జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 77 | హైదరాబాద్, జనవరి 07 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




# మాటల్లో ధనికం.. లెక్కల్లో పేదరికం..!

హైదరాబాద్, జనవరి 6, :కేసీఆర్‌ను కొందరు పిట్టలదొర అంటూ విమర్శిస్తుంటారు. చెప్పేవి ఎక్కువ.. చేసేవి తక్కువ అని తప్పుబడుతుంటారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు.. మభ్యపెట్టడంలో ఆయన ఎక్స్‌పర్ట్ అని చెబుతుంటారు. తెలంగాణ ధనిక రాష్ట్రం.. దేశంలో మనమే నెంబర్ వన్.. అంటూ సీఎం కేసీఆర్ ఎప్పుడూ ఊదరగొడుతుంటారు. అందుకు తగ్గట్టే ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు భారీగా పెంచేశారు. పింఛన్లు, రైతుబంధు, దళితబంధు అంటూ పైసలు విచ్చలవిడిగా పంచేస్తున్నారు. ఎందుకంత అంటే.. మనది ధనికరాష్ట్రం ఆమాత్రం ఉండొద్దా? అంటూ రివర్స్ అటాక్ చేస్తుంటారు. స్వయానా ముఖ్యమంత్రే పదే పదే రిచ్ స్టేట్ అంటూ చెప్పడంతో.. ప్రజలంతా నిజమే కావొచ్చు.. తెలంగాణ ధనిక రాష్ట్రం కావొచ్చు.. అని అంతా అనుకున్నారు. కానీ, అందులో అసలేమాత్రం నిజం లేదని.. అదంతా కేసీఆర్ కల్పించిన భ్రమ అని నీతిఆయోగ్ తాజా నివేదిక తేల్చి చెప్పింది. కేసీఆర్ నోటికి తాళాలు వేసే విధంగా ఆ రిపోర్ట్ ఉంది. ఇన్నాళ్లూ అరచేతిలో స్వర్గం చూపించారని.. తెలంగాణకు అంత సీన్ లేదని.. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. ఇప్పటికే అప్పులపాలై, దివాళా తీసిన ఏపీకంటే.. తెలంగాణనే పేద దేశమని లెక్కలతో సహా చెప్పేసింది నీతిఆయోగ్. 2015-16 జాతీయ సర్వే వివరాల ప్రకారం రూపొందించిన నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రం.. పేదరికంలో దేశంలో 18వ స్థానంలో నిలిచింది. ఏపీ.. దేశంలో 20వ పేద రాష్ట్రంగా నిలిచింది. అంటే.. ఏపీ కంటే రెండు స్థానాలు వెనుకబడే ఉంది తెలంగాణ. ఈ నివేదికను ఆరోగ్యం, పోషకాహారం, విద్య, జీవన ప్రమాణాలు వంటి నాలుగు రంగాల్లో.. వంటనూనెలు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు, గృహవసతి, ఆస్తులు, బ్యాంకు అకౌంట్లు లాంటి 12 అంశాల ఆధారంగా పేదరికాన్ని లెక్కగట్టారు. తాజా నివేదికలో.. పేదరికంలో (మిగతా 2లో..)

## మోడీ భద్రత వైఫల్యానికి బాధ్యులు ఎవరు..?

### సుప్రీంలో పిటీషన్..



ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యానికి బాధ్యత ఎవరిది..? పవర్‌ఫుల్ పీఎం కాన్వాయి 20నిమిషాల పాటు ఫ్లై ఓవర్‌పై నిలిచిపోవడం వెనుక అసలేం జరిగింది..? అడుగడుగునా పహారా.. డేగ కళ్ల నిఘా మధ్య సాగే ప్రధాని పర్యటనలో ఇంతటి భద్రతా వైఫల్యానికి కారణం ఎవరు..? సెక్యూరిటీ రీజన్స్‌తో మోడీ పర్యటన రద్దవడం సంచలనంగా మారింది. బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే.. ఇప్పుడీ ఘటన సుప్రీంకోర్టుకు చేరింది. ప్రధాని పర్యటనలో భద్రతా లోపంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు న్యాయవాది మణిందర్ సింగ్. అసలేం జరిగిందో..ఇందుకు కారణమెవరో తేల్చాలని..అత్యున్నతస్థాయి విచారణ జరపాలని కోరారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం కేంద్రంతో పాటు పంజాబ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీనిపై శుక్రవారం విచారణ చేపడతామన్నారు సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ. మరోవైపు ప్రధాని పర్యటనలో భద్రతా వైఫల్యంపై ముగ్గురు సభ్యులతో హై లెవెల్ కమిటీని ఏర్పాటుచేసింది పంజాబ్ ప్రభుత్వం. మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం ఛన్నీ.

## పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనాలు పెంపు..

హైదరాబాద్ : సంక్రాంతి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పురపాలికల్లోని (మున్సిపాలిటీల్లోని) సిబ్బందికి గౌరవవేతనాన్ని 30శాతం పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఔట్‌సోర్సింగ్ పద్ధతిన ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న 22,533 మందితో పాటు 7,271 మంది ఇతరులు.. అంటే మొత్తం 29,804 మందికి వేతనాలను పెంచారు. పెరిగిన వేతనాలు 2021 జూన్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. గవర్నమెంట్ ఉత్తర్వులకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను పురపాలకశాఖ సంచాలకులు సత్యనారాయణ ఆదేశించారు.

# వచ్చే 4 వారాల్లో తారాస్థాయికి కరోనా కేసులు

ఢిల్లీ : కరోనా కేసులపై తెలంగాణ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయన్నారు. రోజుకి 10 లక్షల కేసులు యూఎస్ లో నమోదు అవుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో 90 శాతం కేసులు ఒమిక్రాన్ ఉంటాయన్నారు డీహెచ్. ప్రస్తుతం డెల్టా50 శాతం, ఒమిక్రాన్ 50 శాతం కేసులు ఉన్నాయన్నారు. అవసరం అయితేనే ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకోవాలని ప్రయివేట్ ఆస్పత్రులకు డీహెచ్ విజ్ఞప్తి చేశారు. ప్రోటోకాల్స్ పాటించాలన్నారు. కేంద్రం మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. ఆక్సిజన్ అవసరం పెద్దగా రావడం లేదని ఆయన తెలిపారు. పేషంట్ కండీషన్ బట్టి ట్రీట్మెంట్ ఇవ్వాలని.. కాస్ట్లీ మందులు వాడొద్దని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలకు డీహెచ్ సూచించారు. ఒమిక్రాన్ వేరియంట్ కు కాక్ టెయిల్ వంటి ట్రీట్మెంట్ అవసరం లేదన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో అనుసరిస్తున్న చికిత్స విధానాల్ని అనుసరించాలన్నారు. మరోసారి అలా చేస్తే రిక్వెస్ట్ లు ఉండవు.. చర్యలు మాత్రమే ఉంటాయని కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులను హెచ్చరించారు. వచ్చే నాలుగు వారాల్లో కరోనా తారస్థాయిలో ఉంటుందన్నారు డీహెచ్. ఫిబ్రవరి మిడిల్ నుంచి కేసులు తగ్గుతాయన్నారు. ప్రతీ ఒకరు జాగ్రత్తగా ఉండాలన్నారు. కరోనా నిబంధనలు పాటించాలన్నారు. 'మాస్క్ ధరించండి, గెదరింగ్స్ వద్దు, ఓపెన్ ప్లేస్ లో ఉండండి, భౌతిక

## రానున్న రోజుల్లో 90 శాతం ఒమిక్రాన్ కేసులు



దూరం పాటించండి, దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే ఇంట్లో ఉండండి, వ్యాక్సిన్ వేయించుకోండి, వ్యాధి లక్షణాలు ఉంటే టెస్ట్ లు, స్వల్ప లక్షణాలు ఉంటే ఇంట్లో ఉండండి, అవసరం అయితేనే హాస్పిటల్ కు వెళ్ళండి' అంటూ ఆయన ప్రజలకు పలు సూచనలు కూడా చేశారు. 2 కోట్ల కరోనా కిట్స్, 1 కోటి మెడిషన్ కిట్స్ రెడీగా ఉన్నాయని తెలిపారు శ్రీనివాసరావు. 27 వేల బెడ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య శాఖలో సెలవులు రద్దు చేశామన్నారు. వ్యాధి లక్షణాలు వదిశాతం ఉన్న టెస్ట చేయించుకోవాలని కోరారు. అలాగే అవసరం అయితే హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వాలన్నారు డీహెచ్. 90 శాతం మందిలో స్వల్ప లక్షణాలు మాత్రమే బయటపడుతున్నాయన్నారు. మరి కొందరిలో 3 రోజుల తరువాత లక్షణాలు తీవ్రం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. హాస్పిటల్ (మిగతా 2లో..)

## ఆందోళనకారుల వద్ద ఆగి ప్రధానికి భరోసా ఇచ్చిన పంజాబ్ సీఎం




చండీగఢ్: ఆందోళనకారుల తన కాన్వాయ్ ఆపి వారితో కాసేపు చర్చించారు పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ. బుధవారం పంజాబ్ వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, నిరసన కారణంగా ఓ వంతెనపై 20 నిమిషాలు ఆగారు. అయితే తన మార్గంలో భద్రతా ఏర్పాటులో వైఫల్యం ఉందన్న కారణంతో పంజాబ్‌లో జరిగే కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుని తిరిగి ఢిల్లీకి వెళ్లారు. ఆ మరుసటి రోజే ముఖ్యమంత్రి చన్నీ కాన్వాయ్‌ను ఆందోళనకారులు . ఈ సందర్భంగా చన్నీ మాట్లాడుతూ "నేను వస్తుండగా నన్ను నిరసనకారులు ఆపారు. అయితే నేను వారిని చంపాలా? రైతులు వారి హక్కుల కోసం వారు ఆందోళన చేస్తున్నారు. (మిగతా 2లో..)

# తెలుగు రాష్ట్రాల్లో ఐటీ దాడుల కలకలం..

## రియల్ ఎస్టేట్ కంపెనీల్లో విస్తృత తనిఖీలు..




హైదరాబాద్ : ఏపీ, తెలంగాణతో పాటు కర్ణాటకలోని రియల్ ఎస్టేట్ కంపెనీల్లో గురువారం ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. మూడు రియల్ ఎస్టేట్ కంపెనీలపై విస్తృత దాడులు చేశారు. తెలుగు రాష్ట్రాలలో మొత్తం 25 చోట్ల ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. హైదరాబాద్, కర్నూలు, అనంతపురం, నంద్యాల, కడప, తాడిపత్రి, బెంగళూరు, బళ్లారిలో ఏక కాలంలో ఈ సోదాలు చేపట్టారు. ఈ దాడుల్లో పెద్దఎత్తున అక్రమాలు బయటపడ్డాయి. కాగా బుధవారం నుంచి హైదరాబాద్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నవ్య కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు కర్ణాటక రాష్ట్రాల్లో పలు చోట్ల నవ్య సంస్థ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను చేపట్టింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్, పటాన్‌చెరులోని సంస్థ కార్యాలయాల్లో ఐటీ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. కాగా బల్కంపేటలోని స్కందాన్షీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, రాగ మయూరి రియల్ ఎస్టేట్ కంపెనీకి చెందిన కార్యాలయాలు, ఆ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, డైరెక్టర్ల ఇళ్లలో కూడా ఐటీ బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. ఈ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారుల నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఇక సోదాలు నిర్వహిస్తున్న ప్రాంతాల్లోకి ఎవరూ రాకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఈ సంస్థలు ఇప్పటి వరకు

## రైతు సంబరాల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన ముగ్గుల పోటీలు




ఇబ్రహీంపట్నం జనవరి తేది 6(ప్రజాపాలన ప్రతినిధి :రైతుబంధు సంబరాలలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం 8,9,10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన , ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించడం జరిగింది . మండలంలో గల అన్ని పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ముఖ్య అతిధిగా . హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విజేతలకు బహుమతులు అందించారు .దేశంలో ఎక్కడా లేని రైతుబంధు పథకమని ఎమ్మెల్యే చెప్పారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి చక్కటి లక్షణాలు అలవర్చుకుని పాఠశాలకు గ్రామానికి చక్కటి పేరు లేవాలని తెలిపారు . ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని పంట దిగుబడి అధికంగాగల రాష్ట్రమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వరప్రసాద్ రెడ్డి, ఏఈఓ రఘు, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి , ఎంపీపీ కృపేష్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాములు , వైస్ ఎంపీపీ మంచి రెడ్డి ప్రతాపరెడ్డి, అల్వాల వెంకటరెడ్డి, మొద్దు అంజిరెడ్డి, నల్లబోలో మమత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మహేష్ బాబు, నిట్టు జగదీశ్వర్, పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ మరియు ఇంటి పన్ను వసూలుపై సమావేశం నిర్వహించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి, జనవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి కమిషనర్ డాక్టర్ పి.రామకృష్ణ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ మరియు ఇంటి పన్ను వసూలు పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మేయర్ జక్క వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వార్డు ఆఫీసర్ డివిజన్లలో ఇంటి ఇంటికి తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త వేరుచేయుట గురించి అవగాహన కల్పించి వారిచేత ఇంటికి వచ్చే చెత్త ఆటో వారికి వేరు చేసిన చెత్తను అందించే విదంగా చూడాలన్నారు, స్వచ్ కార్మికులకు రెండు జతల యూనిఫాంలు, రక్షణ పరికరాలు



అందించాలని వాటితో పాటు ఇంటి ఇంటి నుండి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే స్వచ్ ఆటోలకు తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా సేకరించడానికి వీలుగా పార్టీషన్లు చేయించాలని, ఆటోల నుండి చెత్త పడిపోకుండా ఉండడానికి ఆటోపైన కప్పుకోవడానికి మ్యాట్లు, చెత్త సేకరించడానికి డ్రమ్ములు అందించాలని, హానికరమైన చెత్తను వేయడానికి రెడ్ కలర్ బాక్స్ ను ఆటోకి ఫిటింగ్ చేయించాలని, మైక్ సెట్, పెన్ డ్రైవ్స్ మొదలగునవి స్వచ్ ఆటో వారికి ఇవ్వాలని సూచించారు. “0”% వెస్టేజ్ సాధించాలని కోరారు. హరితహారంలో నాటిన మొక్కలకు పాదులు తీసి ఎరువులు వేయాలని వారంలో రెండు రోజులు ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలని మరియు డంపింగ్ యార్డులో ఉన్న ఎరువులను వినియోగించాలని సూచించారు. పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్న, రోడ్లపై/ఆరుబైట చెత్త వేస్తున్న వారికి మొదటి సారిగా రూ1000 /లు పెనాల్టీలు విధించి వారిలో మార్పు తీసుకురావాలని సూచించారు పెనాల్టీ వేయడం ముఖ్య ఉదేశ్యం కాదని జనాలలో మార్పును ఆశించాలని కోరారు. పన్నుల వసూళ్ళపై మాట్లాడుతూ నేటి వరకు 52% ఇంటి పన్నులు మాత్రమే వసూళ్లు చేసారని ఇక మీదట పన్నుల వసూళ్ళలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ఇప్పటికైనా ఖచ్చితంగా 100% ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని ఆదేశించారు మరియు నూతనంగా నిర్మించిన భవనాలను అసెస్మెంట్ చేసి పన్నులు విధించాలని సూచించారు. వృత్తి వ్యాపార లైసెన్స్ ఫీజులు వసూళ్లు చేయాలని సూచిస్తూ చిన్న చిన్న వ్యాపారులను పీడించకుండా వసూళ్లు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్క వార్డు ఆఫీసర్ సాయంత్రం ఆ రోజు చేసిన పనుల పట్టిక కార్పొరేటర్ కు మరియు కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు, విధుల్లో ఏ ఒక్కరు అలసత్వం ప్రదర్శించిన ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో మేనేజర్ జ్యోతి , రెవెన్యూ ఆఫీసర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ , స్వచ్ సర్వేక్షన్ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 6ప్రజాపాలన ప్రతినిధి :గురువారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి మరియు పంచాయతీ కార్యదర్శులకు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పొలాల్లో కల్లాల నిర్మాణము, లేబర్ మొబిలైజేషన్, శానిటేషన్ , హరితహారం, సోషల్ ఆడిట్ , టాక్స్ కలెక్షన్స్ , వ్యాక్సినేషన్ మరియు ఇతర ఇతర అంశాలపై త్వరితగతి గా పూర్తిచేయుటకు ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు ఏపీ డి సక్రియ నాయక్ ఆదేశించారు ఇట్టి సమావేశంలోఎంపీవో సురేష్ రెడ్డి ఏ పీ ఓ లలిత, ఈ సి విమల, పంచాయతీ కార్యదర్శులు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు హాజరైనారు.

## సోమవారం నుండి పట్లూరులో బెల్ట్ దుకాణాలు బంద్: సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్



వికారాబాద్ బ్యూరో 06 జనవరి ప్రజా పాలన : మద్యం మత్తు బానిసలై కష్టజీవుల కుటుంబాలు కన్నీళ్ల పాలవుతున్నారని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవదేశి ఇందిర అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో సోమవారం నుండి బెల్టు షాపులు నిర్వహించరాదని యువకులు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో కూడా బెల్టుషాపులు నిర్వహించరాదని ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. బెల్టుషాపుల కారణంగా రోజువారీ కూలీ పనులు చేసుకునే కష్టజీవులు యువత అనారోగ్యం పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబాలలో తాగుబోతులు వీరంగం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మితిమీరి మద్యం సేవించడం వలన విచక్షణ జ్ఞానం కోల్పోయి భార్య పిల్లలను వేధిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తాగుడుకు బానిసై నడి రోడ్లపై వికృత చేష్టలతో ప్రజలను హింసిస్తున్నారని అన్నారు. మద్యం సేవించడం వలన భార్యల పుస్తెల తాళ్లకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోయిజ్ ఎంపిటిసిలు స్వప్న సురేష్ మంజుల మహేష్ వార్డు మెంబర్లు నర్సిములు ఖాజా ప్రభు లాలయ్య నీలమ్మ బాలేష్ బోయిని నర్సిములు గ్రామ యువకులు అరుణ్ నర్సిములు గోపాల్ పార్టీ గొల్లముసలి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మాటల్లో ధనికం.. లెక్కల్లో పేదరికం..!

(మొదటి పేజీ తరువాయి)

బిహార్ రాష్ట్రం ఎప్పటిలానే మొదటి స్థానంలో నిలిస్తే.. రెండో రాష్ట్రంగా జార్ఖండ్, మూడో స్థానంలో ఉత్తరప్రదేశ్ నిలిచింది. పేదరికం అతి తక్కువగా ఉన్న రాష్ట్రంగా కేరళ మరోసారి టాప్ ప్లేస్‌లో ఉంది. కేరళ తర్వాతి స్థానంలో గోవా.. సిక్కిం ఉన్నాయి. తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాల్లో.. ఆదిలాబాద్ జిల్లా అన్నిటికంటే పేద జిల్లాగా నిలిచింది. ఆదిలాబాద్‌లో ఏకంగా 27.43 శాతం ప్రజలు పేదరికంలో ఉండగా.. ఆ తర్వాత మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాలు పూర్ డిస్ట్రిక్ట్స్‌గా నిలిచాయి. పేద జిల్లాగా నిలిచిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గోదావరి నది ప్రవేశిస్తుంది. ఇక్కడ అనేక చిన్న నదులు.. వాగులు.. వంకలు ఉన్నాయి. చిన్న.. మధ్య తరహా ప్రాజెక్టుల్ని నిర్మించటానికి అవకాశాలు ఉన్నాయి. సారవంతమైన నల్లరేగడి నేలలు ఉన్నాయి. అయినా.. పాలకులు పట్టించుకోకపోవడంతో ఆదిలాబాద్ జిల్లాను పేదరికం పట్టి పీడిస్తోంది. ఇక, కృష్ణానది ప్రవహిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లా సైతం పేదరికంలోనే ఉంది. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ జిల్లా పేదరికంలో రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలవడం దారుణం. పేదరికం తక్కువగా ఉన్న జిల్లాల్లో హైదరాబాద్.. రంగారెడ్డి.. కరీంనగర్ జిల్లాలు టాప్ త్రీలో ఉన్నాయి. నీతిఆయోగ్ లేటెస్ట్ రిపోర్ట్.. సీఎం కేసీఆర్‌కు కచ్చితంగా షాకింగ్ న్యూసే. ఇన్నాళ్లూ ధనిక రాష్ట్రమంటూ గొప్పలు చెబుతూ.. ప్రజలను మభ్యపెడుతూ వచ్చిన కేసీఆర్.. ఇప్పుడిక తెలంగాణ పేదరికంపై ఏం సమాధానం చెబుతారో చూడాలి...

## వచ్చే 4 వారాల్లో తారాస్థాయికి కరోనా కేసులు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం లేకపోయినా... కొందరు ఇంకా హాస్పిటల్ కు పరుగులు పెడుతున్నారన్నరు. అలాంటి వారి వల్ల అవసరం ఉన్నవారికి బెడ్స్ దొరకని పరిస్థితి తలెత్తుతుందని డీహెచ్ పేర్కొన్నారు.15 రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయన్నారు. నిన్న ఒక్క రోజే తెలంగాణలో 1550 కేసులు రికార్డ్ అయ్యాయన్నారు. అత్యధికంగా జీహెచ్ఎంసీలో 979 కేసులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో కేసులు సుమారు 2 నుంచి 6 రేట్లు పెరిగాయన్నారు. నాలుగు రోజుల 4 రేట్లు కేసులు పెరిగాయని తెలిపారు. 1 నుంచి 3.5శాతం కు పాజిటివిటీ రేట్ పెరిగిందన్నారు. దీంతో పాటు పండుగల వేళ జగ్రత్తగా ఉండలన్నారు.ర్యాలీలు సభలు నిర్వహించవద్దని రాజకీయ నాయకులకు డీహెచ్ విజ్ఞప్తి చేశారు. అన్ని పార్టీలు .. పొలిటికల్ యాక్టివిటీలు ఆపాలన్నారు.

## ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరవ్వాలి: జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

మంచిర్యాల బ్యూరో, జనవరి 6, ప్రజాపాలన : ప్రభుత్వం చేపట్టిన స్థానిక క్యాడర్ బదిలీ ప్రక్రియలో భాగంగా విధులు కేటాయిం చబడిన ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పాఠశాల విద్యాశాఖలో ఉత్తర్వుల ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాల విద్యాశాఖలో గల 34 క్యాడర్సు కు సంబంధించిన 342 ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, వివిధ జిల్లాల నుండి మంచిర్యాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులు తప్పక తమ ఉత్తర్వులతో సంబంధిత పాఠశాలలో తక్షణమే విధుల్లో చేరాలని చూసించారు., మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తప్పక రిపోర్టు చేయబడిన ఉపాధ్యాయుల సమాచారం ఎప్పకటిప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ..




తల్లాడ, జనవరి 6 (ప్రజాపాలన న్యూస్) : తల్లాడ మండలంలోని నారాయణపురం తల్లాడ క్రీస్తు సంఘము ప్రార్థన మందిరములో అధ్యక్షులు సంగసాని.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల పరిషత్ అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు యావత్ మానవాళి కి చూపిన శాంతి, సమాధానం, దయ, కరుణలు, నిరంతర ఆదర్శప్రాయం అని అన్నారు. ఇతరుల యడల ప్రేమ కలిగి జీవించాలని ప్రభువు చెప్పారని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలోరైతు బంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర. వెంకటలాల్,వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి.భద్రరాజు,టి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు జి.వి.ఆర్,పట్టణ ఉపదక్షుడు సంగసాని.శ్రీనివాసరావు, హెూప్ మినిస్ట్రీస్ అధినేత రేవ్.శామ్యూల్, జాషువా గెడ్డం,రాష్ట్ర అధ్యక్షులు అలవాల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో రైతు బంధు సంబరాలు..

### -ఎమ్మెల్యే డా.సంజయ్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, జనవరి 06 ( ప్రజాపాలన ప్రతినిధి): అర్బన్ మండలం జాబితాపుర్ శివారులో లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన రైతు మల్లారెడ్డి తన ఏడెకరాల వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ రైతుబంధు ఇస్తున్న సందర్భంగా ఆయన తన క్షేత్రంలో పండిన వివిధ రకాల కూరగాయలు, విభిన్న పండ్లతో జై కేసిఆర్ అంటూ రాసి అభిమానాన్ని చాటకుంటున్నారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా రైతు ఎడమల మల్లారెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో కూడ రైతుబంధు లేదని కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ విభిన్నరకాల పంటలు విభిన్నంగా పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మల్లారెడ్డికి అభినందనలు తెలిపినారు. జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ ఒకప్పుడు రైతు వ్యవసాయం పెట్టుబడికి నగలు తాకట్టుపెట్టే పరిస్దితి ఉండేదని స్వరాష్ట్రంలో ఆ బాధ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు భాందవుడి రూపంలో తీరిందని, నేడు ప్రతి రైతు స్వతహాగా రైతు బంధు సంబరాలు చేసుకోవటం అభినందనీయమన్నారు. ఈ సందర్బంగా రైతు మల్లారెడ్డి ఏర్పాటు చేసిన ఎడ్లబండిపై క్షేత్రానికి చేరుకుని తన వద్దే తయారైన తేనెతో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం క్షేత్రమంతా కలియదిరిగి విభిన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఎంపీపీ పాలెపు రాజు,రైతు బందు సమితి మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, ఏఈవో హరీష్, జాన్, రాజీ రెడ్డి, గంగారెడ్డి, అంకం సతీష్, నారాయణ గౌడ్, శంకర్, చంద్ర రెడ్డి, నాయకులు, తదితరులు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఐటీ దాడుల కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేసిన ప్రాజెక్టులు.. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల గురించి ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. మరో రెండు రోజుల్లో గుంటూరు, కృష్ణా, నెల్లూరు సోదాలు నిర్వహించనున్నట్లు సమాచారం.

## ఆందోళనకారుల వద్ద ఆగి ప్రధానికి భరోసా ఇచ్చిన పంజాబ్ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

వారికి ఎవరినీ అడ్డుకునే ఆపే ఉద్దేశం లేదు. నిరసనకారులకు ప్రధాని కాన్వాయ్‌కి కిలోమీటర్ దూరం ఉంది. అంత దూరం నుంచి ఎవరైనా ఆపగలరా? ప్రధాని కారును ఎవరూ ఆపరు. నిరసన చేయడం ప్రజాస్వామ్య హక్కు. ఒక వేళ వాళ్లు ఉద్యోగులు అయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని పాటించాలి” అని చన్నీ అన్నారు.ఆందోళనకారులు కొంత దూరం నుంచి కాన్వాయ్‌ను ఆపారు. కాస్త దూరంలోనే తన కారు దిగిన చన్నీ.. నిరసనకారుల వద్దకు నడుచుకుంటూ వెళ్లారు. చన్నీ వస్తుండగా ఆందోళనకారులు పంజాబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చన్నీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఆళ్ళపాడు హైస్కూల్లో ప్లేట్లు పంపిణీ చేసిన ఏసీపీ స్నేహమెహ్రా





బోనకల్ జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం భోజన ప్లేట్లను వైరా ఏసిపి స్నేహమెహ్రా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన భోజనం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా కరోనా, ఒమీ క్రాన్ పట్ల విద్యార్థుల పై దృష్టి సారించాలని, పాఠశాలలో ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని, భోజనం చేసే వేళలో విద్యార్థులు చేతులను శుభ్రపరచుకునే జాగ్రత్తలు తీసుకోవాలని,పాఠశాల ఆవరణలో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కరోనా పట్ల విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్ఐ తేజావత్ కవిత, బోనకల్ మండల విద్యాశాఖ అధికారి ఇందిరా జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండిఏ నజర్



ఇబ్రహీంపట్నం జనవరి తేది 6ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం లో అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండిఏ ప్రత్యేక అధికారులు నజర్ పెట్టారు. అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనాలను గుర్తించి నిర్మించిన నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ ఖాన్ నిరంతరం జెసిబి సహాయంతో కూలుస్తున్న విషయం విధితమే. ఇదే క్రమంలో హెచ్ఎండిఏ నుండి స్పెషల్ అధికారులు గురువారం రోజు ఇబ్రహీంపట్నం లో పలు కాలనీలలో తిరిగి అక్రమంగా నిర్మించిన భవనాలను, వాటి పరిమాణాలను తమ నివేదికలో పొందుపరుచుకున్నారు. పాల్గొన్నవారిలో అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి దామోదర్ నాయక్, జూనియర్ అధికారి వెంకట్ రెడ్డి, జె పి పి వినోద్ కు మార్, కొండ్రు రాజు, కప్పాటి రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు వ్యాక్సినేషన్ వేయించిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు



బోనకల్ ,జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని అల్లపాడు గ్రామంలో కూరకుల వేంకయ్య ఐ ఎఫ్ ఎస్ ప్రాథమిక పాఠశాల నందు 15 నుండి 17 సంవత్సరాల విద్యార్థులకు కరోనా, ఓమిక్రాన్ పట్ల జాగ్రత్త ఉండాలనే ఉద్దేశంతో వ్యాక్సిన్ వేయించేందుకు సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో పంచాయతీ ట్రాక్టర్ ద్వారా బోనకల్ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకోని వచ్చి పాఠశాల విద్యార్థులకు కరోనా వ్యాక్సిన్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు రమేష్, పి ఈ టి మాదవ రావు , బోనకల్ ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ సూపర్వైజర్ దానయ్య , బోనకల్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తులేకలాన్ గ్రామంలో మహెూనియ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్




ఇబ్రహీంపట్నం జనవరి 6ప్రజాపాలన ప్రతినిధి :తుర్కయంజాల్ మున్సిపల్ లో మన్యగూడ చౌరస్తాలో గల మహెూనియా హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం హెల్త్ క్యాంప్ ను తులేకలాన్ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర నిర్వహించడము జరిగింది. ఈ హెల్త్ క్యాంపును గ్రామ సర్పంచి చిలుకల యాదగిరి, ఎంపీటీసీ నాగటి నాగమణి ప్రారంభించారు. మహెూనియా హాస్పిటల్ డాక్టర్ లు మరియు సిబ్బంది గ్రామ పెద్దలు చికిత్స కోసం వచ్చిన మహిళలు, యువకులు , పెద్దలలు సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డైరెక్టర్ దొండేటి పార్థు రెడ్డి, డాక్టర్ భాస్కర్, విజయేందర్ రెడ్డి, డాక్టర్ కీర్తి , క్యాంపు ఇంచార్జి రమేష్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందా పురం ఏ గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



బోనకల్, జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బాగం శ్రీను వాసరావు అదర్వం లో పారిశుద్ధ్య కార్మికులతో పాల్గొని పని చేయడం జరిగింది. అనంతరం బాగం రాకేష్ ఎన్ఆర్ఐ పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తుండగా వచ్చి నేను సైతం మీతో అని స్కూల్ లో పారిశుద్ధ్య కార్మికులు తో పాటు స్కూల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని వారితో పాటు పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసి పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. అదేవిధంగా బాగం రాకేష్ స్కూల్ ను పరిశీలించి నేను ఈ స్కూల్ లో చదువుకోవడం జరిగిందని, పాత జ్ఞాపకాలు తలచుకొని ఈ స్కూల్ లో ఏదైనా పాఠశాల విద్యార్థులకు, మరియు పాఠశాలకు నా వంతు సహాయ సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి, మరియు మల్టీ పర్పస్ వర్కర్ దార సురేష్ పాల్గొన్నారు.





**గుట్కా మరియు నేషేదిత పొగాకు ఉత్పత్తుల పై మధిర లోని టీ స్టాల్ మరియు పాన్ షాప్స్ తనిఖీ చేయడం జరిగింది. మరియు అట్టి యజమానులకు నోటీసు లూ ఇవ్వడం జరిగింది**

## సిద్దులూరు రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా మారిన విద్యుత్ వైర్లు



వికారాబాద్ బ్యూరో 06 జనవరి ప్రజాపాలన : రవాణా సౌకర్యానికి రోడ్ల పాత్ర అనిర్వచనీయం. రోడ్డు సౌకర్యం ఉంటే ప్రజలు, వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతాయి. వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి, సిద్దులూరు వంతెనలకు ఇరువైపుల మట్టి పోసే పనులు ముమ్మరంగా కొనసాతున్నాయి. పులుసుమామిడి వంతెన దగ్గర ఇరువైపుల మట్టి పోసే పనులు పూర్తి కావచ్చాయి. కానీ సిద్దులూరు వంతెనకు ఇరువైపుల మట్టిపోసే పనులు విద్యుత్ మేయిన్ లైన్ కారణంగా నిలిచాయి. రెండు వంతెనలకు ఇరువైపుల మట్టిపోసేందుకు సిద్దులూరు ఎంపిటిసి మహమ్మద్ గౌస్ కాంట్రాక్టు తీసుకున్నాడు. రెండు వంతెనలలో పులుసుమామిడి వంతెన పనులు పూర్తి చేయగలిగాడు. సిద్దులూరు వంతెన పనులు విద్యుత్ మేయిన్ వైర్ల కారణంగా అర్ధాంతరంగా నిలిచిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారికి ఒకవైపు మహమ్మద్ రహీమ్ ఇంటి నుండి రోడ్డుకు మరో వైపు ఉన్న మహమ్మద్ పాష ఇంటి వరకు ఉన్న విద్యుత్ మేయిన్ వైర్ల ఎత్తునైనా పెంచాలి లేదా పూర్తిగా తొలగించాలి. విద్యుత్ అధికారులకు కాంట్రాక్టర్ గౌస్ పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో వంతెనకు ఇరువైపుల మట్టి పోసే పనులు పూర్తి కావాలంటే సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా కరోనా టీకా వేయించాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 06 జనవరి ప్రజాపాలన : తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా కరోనా టీకా వేయించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ స్కూల్ లో 15 నుండి 18 సంవత్సరాల వయసుగల వారికి వ్యాక్సినేషన్ ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007 సంవత్సరం లేదా అంతకు ముందు పుట్టిన విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ తప్పకుండా తీసుకోవాలన్నారు. 2007 సంవత్సరం జనవరి 01 నుండి డిసెంబర్ 31 వరకు పుట్టిన ప్రతి ఒక్క విద్యార్థి కరోనా టీకా తీసుకోవచ్చన్నారు. వైద్యుల పర్యవేక్షణలో వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు మరియు వైద్యుల సలహా సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి విపత్తు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందన్నారు. కళాశాలకు మరియు పాఠశాలకు వైద్య సిబ్బంది వచ్చి 15 సం" నుండి 18 సంవత్సరాల పిల్లలకు కరోనా టీకా వేస్తారన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి తుకారాం డాక్టర్ జీవరాజ్ మెడికల్ ఆఫీసర్ మరియు వైద్య సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మేడికల్ ఆఫీసర్ మరియు వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు సంబరాలలో వరి నారు తో కె.సి.ఆర్ కొప్పుల ఈశ్వర్ పేర్లు



వెల్గటూర్, జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం గుల్లకో గ్రామంలో రైతుబంధు ఉత్సవాలు భాగంగా గురువారం వరి నారు తో వరి పొలంలో రైతుబంధుఅని రాసి మరియు యు ముఖ్యమంత్రి కె.సి.ఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లు రాసినారు. గుల్లకోట గ్రామంలో లోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం పై ఉన్న అభిమానాన్ని చాటుకొని సంబరాలు గురువారం రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి కూనమల్ల లక్ష్మి లిగయ్య, జెడ్.పి.టి.సి.బి. సుధారాణి రామస్వామి, రైతు బంధు సమితి వెల్గటూర్ మండల కో-ఆర్డినేటర్ చుక్క శంకర్ రావు, సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, తె.రా.స యూత్ ప్రధాన కార్యదర్శి రాజు,పడిదం వెంకటేష్, చుంచు మల్లేశం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, జనవరి 06( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని రైతు వేదిక నందు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఇబ్రహీంపట్నం మండలం యొక్క కళ్యాణలక్ష్మీ మరియు షాది ముబారక్ చెక్కులు పంపిణీ జరిగినది మొత్తం చెక్కులు 74 మొత్తం అమౌంట్ 74,08,584/ ఎంపీపీ జజలా భీమేశ్వరి జడ్పిటిసి కంతం భారతి డీటీ పద్మ ,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుగుణాకర్ రావ్ ఆర్ఐ భూమేశ్ సర్పంచులు , ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ




దండేపల్లి, జనవరి 06, ప్రజాపాలన :బస్సు ను అజాగ్రత్త బస్సు నడిపి, రోడ్డు ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశాడు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ దండేపల్లి మండల కమిటీ సమావేశాన్ని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులు అజ్మీరా భరత్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గోని మాట్లాడారు. ముత్యంపేట్ గ్రామంలోని బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతున్న వర్షిణి అనే 15 సంవత్సరాల విద్యార్థిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిందని అన్నారు. ఈ రోడ్డు ప్రమాదం లో విద్యార్థినికి తీవ్ర గాయలు కాగా విద్యార్థిని తల్లితండ్రులు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థినికి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని ,ఈ నిరుపేద విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని,వెంటనే 20 లక్షలు రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యల్లో భాగంగా జాతీయ రహదారిని అనుకోని ఉన్న గ్రామాల రోడ్డు వద్ద, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలల్లో, రోడ్డు పై భారీ కేడ్లు , స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చూసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వినోద్, హరీష్ చందు,సహాయ కార్యదర్శులు భూమేష్, రాహుల్,సాయి, సలహా దారులు నిశ్వంత్, పవన్, మహేష్, సభ్యులు రాజశేఖర్, సాయి కుమార్, భీమేష్, రాహుల్ పాల్గొన్నారు.





## కేకేఆర్ఎమ్ ట్రస్ట్, సీల్ వెల్ కార్పొరేషన్ ప్రైలిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

హైదరాబాద్ : నగరమంతా నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని ఒక ప్రక్కన సంతోషంలో ఓలలాడుతుంటే, మరి కొందరేమో అదిగో మూడో వేవ్ ఇదిగో ఒమిక్రాన్ అని భయాందోళనతో ముడుచుకు పోతున్నా నిస్సహాయులకు తోడుగా నిలిచి మానవీయ పరిమళాలు వెదజల్లిన కేకేఅర్ఎమ్ ట్రస్ట్ మరియు సీల్ వెల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు మెట్టుగూడ, కౌకూర్, సికింద్రాబాద్, తార్నాక, ఎల్.బి.నగర్లలో చేసిన అలుపెరుగని సేవాకార్యక్రమాలు ప్రజాపాలన పాఠకులకు గుర్తుండే వుంటాయి. ఆ క్రమంలో భాగంగా జనవరి 6వ తేదీ శేరి లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ పారిశుధ్య కార్మికులకు కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్, సీల్ వెల్ కార్పొరేషన్ (ప్రై)లి. సంయుక్త ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసారు. కోవిడ్ 19 తో ప్రపంచమంతా ఇల్లుదాటి బయటకు రావడానికి అదిరిపోయిన తొలి రోజుల్లోనూ కేకేఆర్ఎమ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ కుసుమ భోగరాజు తన సేవా కార్యక్రమాలు నిలుపు చేయలేదు. పైగా మొదట్లోనే వీరు పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాలు మాస్కులు, శానిటైజర్లు ఇంటింటికీ తిరుగుతూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పంపిణీ చేసారు. ఈ చలి కాలంలోనూ సీల్ వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సీ.ఎమ్.డి బండారు సుబ్బారావు సౌజన్యంతో దుప్పట్లు అందజేసి వారిపట్ల తనకున్న సామాజిక బాధ్యతను ఆదర్శవంతమైన రీతిలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు దారుపల్లి అనిల్, నల్లి ఇశ్రాయేలు, కేకేఆర్ఎమ్ ట్రస్ట్ ట్రస్టీ కుసుమ నాగమణి, ట్రస్ట్ కో ఆర్డినేటర్ కే.నాని ట్రస్ట్ అధినేత డాక్టర్ లయన్ కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 07, జనవరి 2022


## 'సహకార' పథంలో ఆర్థిక సాధికారత

సహకార సంఘాల విజయగాథలు తెలంగాణ ప్రాంత చరిత్రలో ఉజ్వల అంశాలు. 'ముల్కనూర్ కో ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ అండ్ మార్కెటింగ్ సొసైటీ' పలు విధాల ఒక ఆదర్శప్రాయ సంస్థ. ఏటా ఇరవై కోట్ల రూపాయలకు పైగా రుణాలను మంజూరు చేసే ఈ సంస్థ వార్షిక వ్యాపార మొత్తం రూ.100 కోట్లకు పైగా ఉంటుంది. వరి విత్తనాల ఉత్పత్తి, విక్రయాలకు కూడా ఈ సహకార సంఘం ప్రసిద్ధి. కరీంనగర్ డెయిరీగా ప్రసిద్ధి పొందిన కరీంనగర్ డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ యూనియన్‌లో 70వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఈ సహకార సంఘం తెలంగాణ వ్యాప్తంగా రోజూ రెండు లక్షల లీటర్ల పాలు సేకరించి 1.7 లక్షల లీటర్ల పాలను విక్రయిస్తుంది. స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న 'కో ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ' (సెస్) 2.14 లక్షల మంది సభ్యులతో వర్ధిల్లుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 173 గ్రామాల్లో విస్తరించి ఉన్న ఈ సంస్థ గ్రామీణ విద్యుద్దీకరణలో చరిత్ర సృష్టించింది. శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్న 'కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ' (డిసిసిబి) దేశంలోనే అగ్రగామి సహకార కేంద్ర బ్యాంక్‌గా పేరు గాంచింది. కరోనా ఉపద్రవంలోనూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో 2020–21 ఆర్థిక సంవత్సరంలో రూ.51 కోట్లకు పైగా లాభాలను ఆర్జించిన ఏకైక సహకార బ్యాంక్ ఇది. అదే ఆర్థిక సంవత్సరంలో 16 శాతం వృద్ధిరేటుతో రూ.3973 కోట్ల వ్యాపారం చేసిన ఘనత ఈ సంస్థకు ఉంది. ఇదెలా సాధ్యమయింది? 2008లో ప్రపంచాన్ని కమ్మివేసిన ఆర్థిక మాంద్యాన్ని గుర్తు చేసుకోండి. బ్యాంకింగ్ పరిశ్రమ కుదేలయిపోయింది. పెట్టుబడుల సంస్థలు దివాలా తీశాయి. మదుపుదారులు, పారిశ్రామికవేత్తలు, సామాన్య వేతన జీవులు ఏదో ఒక విధంగా నష్టపోయారు దివాలా తీసిన బ్యాంకులను ఆదుకోవడానికి, షేర్ మార్కెట్లలో స్థిరత్వాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఉద్దీపన పథకాలు ప్రకటించడం అనివార్యమైపోయింది. పెట్టుబడిదారుల, లాభార్జనే ధ్యేయంగా చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వ్యాపార సంస్థల యాజమాన్యాల స్వార్థానికి తలకిందులయిపోయిన ఆర్థిక వ్యవస్థలను నిలబెట్టేందుకు ప్రభుత్వాలు ప్రజల సొమ్మునే వినియోగించవలసి వచ్చింది. అయినప్పటికీ ఆ ప్రపంచ ఆర్థిక సంక్షోభ విషమ పర్యవసానాల ప్రభావం ఇప్పటికీ మన దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ కన్పిస్తూనే ఉంది. అంతటి సంక్షోభాన్నీ సహకార సంస్థలు మాత్రమే విజయవంతంగా అధిగమించగలిగాయన్నది చాలా కొద్దిమందికి మాత్రమే తెలిసిన వాస్తవం. ఐక్యరాజ్యసమితి 2009లోనే ఈ విషయాన్ని ఒక నివేదికలో స్పష్టంగా చెప్పింది. మాంద్యం ఎంత తీవ్రంగా ఉన్నప్పటికీ ఆర్థిక సహకార సంఘాల ఆర్థిక పరిస్థితి ఒడిదుడుకులు లేకుండా యథావిధిగా ముందంజ వేస్తోందనీ వ్యవసాయ సహకార సంఘాలు కొత్త ప్రత్యామ్నాయ మార్కెటింగ్ విధానాలతో సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయనీ వినియోగదారుల సహకార సంఘాలు తమ వ్యాపారాన్ని మరింతగా పెంపొందించుకున్నాయని, కార్మిక సహకార సంఘాలు సైతం తమ పెరుగుదలను కాపాడుకున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదిక సవివరంగా వెల్లడించింది. సహకార సంస్థల ఈ అసాధారణ సాఫల్యాలకు దోహదం చేసిందేమిటి? భిన్న తరహా యాజమాన్యాలు, మూలధనీకరణ పద్ధతులే ప్రధాన కారణాలు. ఈ రెండు అంశాలు సంక్షోభ నేపథ్యంలో కార్పొరేట్ క్రెడిట్ యూనియన్లు, బ్యాంకుల ఆర్థిక వ్యవహారాలను అస్తవ్యస్తం చేశాయి. అవే రెండు అంశాలు సహకార సంఘాలను, ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోగలిగేలా చేశాయి. సహకార సంఘాలు సభ్యుల సంస్థలు. అంటే సభ్యులే వాటి యాజమానులు. కనుకనే, ఇతర ఆర్థిక సంస్థలతో పోల్చి చూస్తే సహకార సంఘాలు స్వతస్సిద్ధంగా చిక్కులకు తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. లాభార్జన వాటి ధ్యేయం కానేకాదు. అలాగే సభ్యుల ప్రయోజనాలకు నియమ విరుద్ధంగా ఎట్టి పరిస్థితులలోనూ ప్రాధాన్యమివ్వవు. పనికి రాని, వృధా అయ్యే రుణాలను సభ్యులకు ఇవ్వాల్సిన అవసరం సహకార సంస్థలకు ఉండదు. కనుకనే నష్టదాయకమైనవిగా భావించిన రుణాలు ఇచ్చేందుకు అవి అంగీకరించవు. అయితే ఇటువంటి రుణాలు ఇవ్వక తప్పని పరిస్థితులు కార్పొరేట్ బ్యాంకులలో ఉన్నాయి. అతి తక్కువ వడ్డీలకు గృహ రుణాలు ఇవ్వడం వల్లే అమెరికా, యూరోపియన్ దేశాలలో బ్యాంకులు దివాలా తీయడం అనివార్యమయింది. సహకార సంఘాల పాలనా పద్ధతులు కార్పొరేట్ సంస్థలలోని వాటికంటే భిన్నమైనవి. సభ్యులకు తామివ్వదలుచుకున్న రుణం ఇతర సభ్యుల డబ్బేనన్న వాస్తవాన్ని సహకార సంఘాల యాజమాన్యం విస్మరించదు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే సహకార పరపతి సంఘాలు తమకు అవసరమైన ఆర్థిక వనరులకు మూలధన విపణిపై ఆధారపడవు. సభ్యుల పైన మాత్రమే ఆధారపడతాయి. సభ్యులు జమ చేసిన డిపాజిట్ల నుంచి మాత్రమే సహకార సంఘాలు నిధులు సమకూర్చుకుంటాయి. ఈ వాస్తవాల దృష్ట్యా నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రోత్సహించే ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు ప్రత్యామ్నాయంగా ఆచరణీయ, ప్రజల కేంద్రిత నమూనాలు ఉన్నాయనేది స్పష్టం. మదుపుదారుల కంటే సభ్యుల విశాల ప్రయోజనాలకు అంకితమైన ప్రత్యామ్నాయ సంస్థలవి. ఇవే వ్యవసాయం, తోటల సాగు, మత్స్య పరిశ్రమ మొదలైన వాటిలో ప్రాంతీయ ప్రాతిపదికన వ్యవస్థీకృతమైన సహకార సంఘాలు. వీటితో పాటు ఉత్పత్తిదారుల, వినియోగదారుల సహకారసంఘాలు, చేతి వృత్తి కళాకారుల చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు మొదలైనవి సభ్యుల ఆర్థిక ప్రయోజనాలకు తోడ్పడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక స్థిరత్వాన్ని సమకూరుస్తున్నాయి. అయినప్పటికీ సహకార వ్యాపార సంస్థల నమూనా వ్యవసాయం మొదలైన రంగాలలో ఇంకా సంపూర్ణ స్థాయిలో ప్రాధాన్యం పొందడం లేదు. అభివృద్ధి ఫలాలను సమాజమంతటికి అందించేందుకు వీలుగా విభిన్న ఆర్థిక కార్యకలాపాలలో సహకార విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని మన విధాన నిర్ణేతలు గుర్తించవలసిన సమయమాసన్నమయింది. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ పరిణామాల నేపథ్యంలో మదుపుదారుల ఆధారిత కంపెనీలతో పోటీపడేలా సహకార సంఘాలకు సమానవకాశాలు కల్పించే విషయాన్ని విధాన నిర్ణేతలు, చట్ట నిర్మాతలు తక్షణమే పరిగణనలోకి తీసుకోవలసి ఉంది. ఈ సందర్భంగా సమగ్ర సహకార విధానాన్ని తీసుకు వస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించడం ఎంతైనా ముదావహం. పోటీదాయక వాతావరణాన్ని సమర్థంగా ఎదుర్కోగలిగేలా యావత్ సహకార రంగాన్ని ప్రతిపాదిత కొత్త సమగ్ర సహకార విధానం పటిష్ఠ పరిచే విధంగా ఉండాలి. రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)లను ప్రస్తుత సంఖ్యను 65 వేల నుంచి 3 లక్షలకు పెంచేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అయితే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా మార్చివేసేందుకు ప్రభుత్వం పూనుకోడంపై సహకార ఉద్యమ శ్రేయోభిలాషులు పలు సంశయాలు వ్యక్తం చేస్తున్నారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం 2020లో తీసుకువచ్చి, గత ఏడాది ఉపసంహరించుకున్న మూడు కొత్త సాగు చట్టాల కారణంగానే సహకార ఉద్యమకారులు ప్రభుత్వ సంకల్పాన్ని శంకిస్తున్నారు. ప్రజలకు ఆహార భద్రత కల్పించడం ముఖ్యం. వ్యవసాయ మార్కెటింగ్ విధానాలు రైతులకు మంచి ఆదాయాన్ని సమకూర్చగలగాలి. ఈ రెండు అంశాలపై ఆచరణీయ విధానాలను రూపొందించడానికి తక్షణ ప్రాధాన్యమివ్వాలి. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపార కార్యకలాపాలలో రైతులను సంపూర్ణ భాగస్వాములుగా చేసే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం పదేళ్ళ క్రితం రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటుకు చొరవ తీసుకుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంస్థల సహకారంతో మూడు కీలక అంశాలలో నిర్ణయాత్మక పాత్ర నిర్వహించాలి.

## రైతాంగ విజయం కొత్త సంవత్సరానికి శుభసూచకం

2021 సంవత్సరంలో రైతాంగ పోరాటం ఒక కొత్త చరిత్రను నమోదు చేసింది. ఈ పోరాటానికి మోడీ ప్రభుత్వం తల వంచక తప్పలేదు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయక తప్పలేదు. రైతాంగం సమైక్యతతో, అకుంఠిత దీక్షతో జరిపిన పోరాటానికి ప్రభుత్వం లొంగిపోక తప్పలేదు. ఈ విజయంతో్‌ఐక్యంగా పోరు సల్పితే విజయం మీదేనన్న స్పష్టమైన సందేశాన్ని – కార్మిక వర్గానికి పంపింది. ఈ రైతాంగ ఉద్యమం ఫలితంగా కార్మికులు, కర్షకుల మధ్య ఐక్యత పెరగడం మనం చూశాం. వారి సంయుక్త కార్యాచరణలో అది ప్రస్ఫుటంగా వెల్లడైంది. హిందూత్వాకార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా భవిష్యత్తులో సాగే పోరాటాలు, నిరసనలకు ఇదొక పునాదిని వేస్తుంది. ప్రజలను పూర్తి స్థాయిలో కష్టనష్టాలకు గురిచేసిన 2021 సంవత్సరం ముగిసింది. గతేడాది మార్చి – మే మాసాల్లో డెల్టా వేరియంట్‌తో కోవిడ్ సెకండ్ వేవ్ బీభత్సాన్ని సృష్టించింది. ప్రజలను అతలాకుతలం చేసింది. జనవరిలోనే కరోనాపై విజయం సాధించామంటూ మోడీ, ఆయన ప్రభుత్వం ప్రకటించేసుకున్నారు. దాంతో ఆ తర్వాత తలెత్తిన ఈ దాడికి దేశం ఏవిధంగానూ సమాయత్తం కాలేదు. ఈ తప్పుడు ఆశావాదం ఫలితంగా, వేలాదిమంది మరణించారు. వారిలో చాలామంది మరణాలు కనీసం రికార్డులకు కూడా ఎక్కలేదు. ఆక్సిజన్ లేక ఊపిరి ఎగబీలుస్తూ, ఆయాసంతో బాధపడుతున్న రోగులను, గంగా నదిలో తేలియాడుతున్న శవాలను ప్రపంచ దేశాలన్నీ వీక్షించాయి. కానీ, దేశాన్ని ఇంత అధ్వాన్న స్థితికి దిగజార్చినందుకు ప్రధాని నుండి కనీసం చిన్నపాటి పశ్చాత్తాపం కానీ, ఆవేదన కానీ కనిపించలేదు. దానిపై ఒక్క మాట కూడా లేదు. వ్యాక్సిన్లకు సంబంధించి కూడా అంటే సకాలంలో తగిన సంఖ్యలో వ్యాక్సిన్లను సమకూర్చుకోవడం, దేశంలో వాటి ఉత్పత్తిని పెంచడం, వేగంగా, సమానంగా అందరికీ అందేలా పంపిణీ చేయడం వంటి అంశాల్లో అదే గందరగోళ పరిస్థితులు చూశాం. మొదటిసారి దేశ ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్లు ఇవ్వడానికి బదులుగా ధరను నిర్ణయించారు. ఇక ఆ తర్వాత 18 ఏళ్ళు దాటిన పెద్దలందరికీ డిసెంబరు 31 లోగా రెండు డోసుల వ్యాక్సిన్లను అందచేస్తామని జూన్‌లో ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలియచేసింది. కానీ ఇప్పటికీ కేవలం 65 శాతం మందే పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ తీసుకున్నారు. అంటే 35 శాతం కొరత వుందన్నమాట. ఇదే సమయంలో ఒమిక్రాన్ వేరియంట్ దేశాన్ని చుట్టుముడుతోంది. కరోనా సెకండ్ వేవ్‌ను ఎదుర్కొనేందుకు సరైన ప్రణాళిక రూపొందించడం, అన్ని సదుపాయాలు, చర్యలతో ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచడం, సమగ్ర వ్యాక్సినేషన్




డ్రైవ్‌ను రూపొందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమవడమే కాదు, మరోపక్క తన విచ్ఛిన్నకర, కార్పొరేట్ అనుకూల ఎజెండాతో ముందుకు సాగేందుకు ఈ సమయాన్నే ఉపయోగించుకుంది. రూ.1.75 లక్షల కోట్ల మేరకు ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులను ఉపసంహరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించారు. ఆ తర్వాత, రూ.6 లక్షల కోట్ల మేరకు ప్రభుత్వ రంగ ఆస్తులను విక్రయించే ప్రణాళికను చేపట్టారు. ఇదంతా ఓడరేవులు, విమానాశ్రయాలు, రైల్వే ట్రాకులు, భూమి ఇతర ఆస్తులను ప్రైవేటు పార్టీలకు లీజుకిచ్చే పేరుతో అయిన కాడికి అమ్మేయడం తప్ప మరొకటి కాదు. ఇక మరోవక్క కార్పొరేట్లకు ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇచ్చిన రుణాలు రద్దు చేయడం కొనసాగుతూనే వుంది. రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించనున్నారు. ఎల్‌ఐసి వాటాలను ఉపసంహరించుకున్నారు. అంబానీ, అదానీల పట్ల ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రదర్శించిన పక్షపాతం కారణంగా కరోనా మహమ్మారి సమయంలో కూడా వారు అభ్యంతరకరమైన రీతిలో లాభాలు ఆర్జించారు. 2021లో అంబానీ నికర ఆస్తులు 927 కోట్ల డాలర్లకు చేరుకుంది. అదానీ ఆస్తుల విలువ 787 కోట్ల డాలర్లకు పెరిగింది. ఇక ప్రజలకు సంబంధించి చూసినట్లైతే వారిపై ఇబ్బడి ముబ్బడిగా భారాలు మోపారు. కరోనా సెకండ్ వేవ్ ప్రజలను దారుణంగా దెబ్బ తీసింది. నిరుద్యోగం విశృంఖలంగా పెరిగిపోయింది. ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు మరింత పెరిగాయి. అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా భగ్గుమన్న ద్రవ్యోల్బణం ప్రభావంతో సామాన్యులు సంపాదించుకున్న కనీస ఆదాయాలు తుడిచిపెట్టుకుపోతున్నాయి. ఫలితంగా లక్షలాదిమంది దారిద్ర్యం లోకి నెట్టబడ్డారు. ఉపాధులు కోల్పోయి, నిరుద్యోగం పెరిగిపోతున్న కారణంగా ఆదాయాలు నష్టపోవడం కూడా పేదరికం పెరగడానికి మరో కారణమైంది. 2020–21లో కరోనా మహమ్మారి విలయతాండవం చేసిన కాలంలో దాదాపు 7 నుండి 8 కోట్ల మంది అదనంగా దారిద్ర్యం లోకి జారిపోయారు. మరోవైపు కేంద్రం, ఆర్‌ఎస్‌ఎస్ హిందూత్వ ఎజెండాను తీవ్రంగా అమలు చేస్తోంది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదాను ధ్వంసం చేసి, దానికి గల ప్రత్యేక హోదాను తొలగించిన తర్వాత రాష్ట్రం గుర్తింపును, దానికి గల భౌగోళిక, రాజకీయ పొందికను కూడా మార్చాలని చూస్తోంది. కాశ్మీర్ లోయ హోదాను, దాని రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించే లక్ష్యంతో అసెంబ్లీ సీట్ల పునర్విభజనను ఒక పద్ధతి ప్రకారం సాగిస్తోంది. అమిత్ షా ఆ వరుస క్రమాన్ని నిర్దేశించారు–ముందు పునర్విభజన, ఆ తర్వాతే ఎన్నికలు, ఆ తర్వాత రాష్ట్ర ప్రతిపత్తి. కత్తిరించిన రాష్ట్ర హోదాతో జమ్మూ కాశ్మీర్ సమగ్రతను నాశనం చేయవచ్చన్నది వారి ప్రణాళికగా వుంది. ఈలోగా, పౌర హక్కుల అణచివేతను వదిలిపెట్టలేదు. కాశ్మీర్‌లో భద్రతా బలగాలదే రాజ్యం అనుకుంటే ఈశాన్య ప్రాంతాలకూ అదే వర్తిస్తుంది. నాగాలాండ్‌లో 13మంది పౌరులను సైన్యం కాల్చివేయడం చూస్తుంటే జాతీయ భద్రత లోపించిందనే విషయాన్ని మనకు గుర్తు చేస్తోంది. హిందూత్వ పాలకులకు, అంతర్గత, బహిర్గత శత్రువులపై పోరాటం జరిపేందుకు పటిష్టమైన భద్రతతో కూడిన దేశాన్ని నిర్మించడం అవసరం. అంతర్గతంగా అంటే ముస్లింలే శత్రువులనేది స్పష్టమవుతోంది. మైనారిటీలను లక్ష్యంగా పెట్టుకుని బిజెపి నేతలు ప్రతీసారీ కవ్వించే రీతిలో విద్వేష ప్రసంగాలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం నిలకడగా సాగుతోంది. మైనారిటీలకు వ్యతిరేకంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో వరుసగా పలు చట్టాలను ఆమోదించిన ఫలితమే ఇవన్నీ. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఇటీవలే కర్నాటకలో మత మార్పిడి చట్టాలను ఆమోదించారు. యు.పి, ఎం.పి ల్లో చేసిన చట్టాలు లవ్ జిహాద్‌ను లక్ష్యంగా చేసుకుని, మతాంతర వివాహాలను చేసుకున్న ముస్లిం యువతను అరెస్టు చేయగా, కర్నాటక చట్టం క్రైస్తవులపై దృష్టి పెట్టింది. ముస్లింలపై, వారి జీవనోపాధులపై నిరంతరాయంగా దాడులు జరుగుతూనే వున్నాయి. మరోవైపు ఈ ఏడాదిలో క్రైస్తవులపై, వారి ఆరాధనా స్థలాలపై కూడా ముమ్మరంగా దాడులు జరిగాయి. క్రిస్మస్ పండుగ రోజున కూడా ఇటువంటి దాడులు చోటు చేసుకున్నాయి. మదర్ థెరిస్సా మిషనరీస్ ఆఫ్ చారిటీకి విదేశీ విరాళాల లైసెన్స్‌ను కూడా తిరస్కరించారు. ఇలా మొత్తంగా ఈ సంవత్సరమంతా కూడా కోవిడ్ మహమ్మారిని సమర్థవంతంగా నియంత్రించడంలో విఫలమవడం, నిరుద్యోగం, ధరల పెరుగుదల కారణంగా ప్రజలపై భారాలు పెరగడం, మైనారిటీలపై బహుముఖ దాడులు జరగడం కనిపిస్తోంది. ఈ దాడులన్నింటినీ ప్రజలు ప్రతిఘటిస్తూనే వున్నారు, తిరిగి పోరాడుతూనే వున్నారు. ఏప్రిల్‌లో జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళల్లో బిజెపి పరాజయాలను చవిచూసింది. అస్సాంలో మాత్రమే అధికారాన్ని నిలబెట్టుకోగలిగింది. అది కూడా చాలా స్వల్ప మెజారిటీతో. ఈ ఏడాదిలో చివరిగా జరిగిన ... కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని వనరులను పూర్తి స్థాయిలో వినియోగించినా, హిందూత్వ ప్రచారాన్ని సాగించినా బిజెపి కి పరాభవం తప్పలేదు. చండీగఢ్ కార్పొరేషన్‌ను బిజెపి కోల్పోగా, ఆప్ ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. పోరాటాలు, ప్రజా నిరసనలు, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలోనే బిజెపి కి ఈ ఎన్నికల పరాజయాలు సంభవించాయి. ఇక చారిత్రక రీతిలో రైతాంగం సాగించిన పోరాటం దేశంలో ప్రజా పోరాటాలు, ఉద్యమాల చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించింది. 2021 సంవత్సరంలో రైతాంగ పోరాటం ఒక కొత్త చరిత్రను నమోదు చేసింది. దేశ రాజధాని ఢిల్లీ చుట్టుపక్కల ఏడాది పాటు నిలకడగా సాగించిన నిరసనల్లో వేలాదిమంది రైతులు పాల్గొన్నారు. ఈ పోరాటానికి మోడీ ప్రభుత్వం తల వంచక తప్పలేదు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయక తప్పలేదు. రైతాంగం సమైక్యతతో, అకుంఠిత దీక్షతో జరిపిన పోరాటానికి ప్రభుత్వం లొంగిపోక తప్పలేదు. ఈ విజయంతో–ఐక్యంగా పోరు సల్పితే విజయం మీదేనన్న స్పష్టమైన సందేశం – కార్మిక వర్గానికి అందింది. ఈ రైతాంగ ఉద్యమం ఫలితంగా కార్మికులు, కర్షకుల మధ్య ఐక్యత పెరగడం మనం చూశాం. వారి సంయుక్త కార్యాచరణలో అది ప్రస్ఫుటంగా వెల్లడైంది. హిందూత్వాకార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా భవిష్యత్తులో సాగే పోరాటాలు, నిరసనలకు ఇదొక పునాదిని వేస్తుంది. కొత్త సంవత్సరం ఈ శుభ సూచనతోనే ప్రారంభం కానుంది.

## సినిమా సూపిస్తే ...

ఒక మిత్రుణ్ణి కలవడానికి పోతాము. కొద్దిగా నస కేసు అని ముందే తెలుసు. అయినా ఫ్రెండ్ కదా అన్న ఒకే ఒక్క సెంటిమెంటుతో కలుస్తాం. అలా అతణ్ణి కలిసొచ్చాక మిగతా వాళ్ళు అడుగుతారు ఏమి చెప్పాడని. అబ్బా సినిమా చూపించాడురా బాబూ అని మొదలు పెడతాం. ఇంతకు ముందు చుక్కలు చూపించాడురా అనేవాళ్ళు. సినిమా చూపించాడురా అని తరువాత మార్చారు. ఇలా డైలాగులు మారుతుండడం, కొత్తవి రావడం. అవీ సినిమాల నుండి తీసుకున్నవే ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. అలా సినిమా మన జీవితాల నుండి విడదీయలేని మీడియాగా మారిపోయింది. సినిమా అంటే చిత్రం. అది బహు విచిత్రం. చట్టానికి కళ్ళు లేవు అన్న పేరుతో ఒకరు తీస్తే చట్టానికి వేయి కళ్ళు అని ఇంకొకరు తీస్తారు. ఒకాయన గుళ్ళూ గోపురాలపై సినిమాలు తీస్తే ఇంకొకాయన గూండాలు మాఫియాలపై తీస్తాడు. ఏ కొద్ది మందో ప్రజల కష్టాలను చూపించే సినిమాలు తీస్తారు. ప్రజలు నేర్చుకోవలసిన ఆదర్శాలను ఇంకా తక్కువమంది తీస్తారు. ఇక సైన్సును ఆసరాగా చేసుకొని అదే సైన్సుకు వ్యతిరేకంగా మూఢ నమ్మకాలను సినిమాలుగా తీసే వాళ్ళూ ఉన్నారు. ఇలా సినిమా ఎన్నో అవతారాల్లో కనిపిస్తుంది. ఇక అన్నింటిలోనూ కొత్త తరం వచ్చినట్టే సినిమాలోనూ వచ్చి ఇప్పుడు షార్టు ఫిల్ములు తీస్తున్నారు. సినిమా అంటే రెండున్నర లేదా మూడు గంటలు ఉండాలన్న రూల్ లేదిప్పుడు. కథను బట్టి ఉంటుంది. సినిమా చుట్టూ ఎంత సినిమా నడుస్తుందో ఈ మధ్య తెలుస్తోంది. రోజుకో కామెంటు. రోజుకో వార్త. రాజకీయాలను సినిమాగా తీసే రోజులు పోయి సినిమానే రాజకీయమైందని ఇప్పుడు చర్చ నడుస్తోంది. సినిమా నటులు రాజకీయాల్లోకి రావడం అటు కేంద్రంలో కానీ ఇటు రాష్ట్రాల్లో కానీ కొత్త కాదు. వచ్చారు. నిరూపించారు సినిమా పవరేంటో. ఆ తరువాత ఆటుపోట్లు తిన్నారు. అది వేరే సంగతి. సినిమా టికెట్ల ధరలపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. అది కూడా సినిమా వల్లే రక్తి కడుతోంది. ప్రజల నిత్యావసరాల రేట్లు ముందు తగ్గించండి. తరువాత సినిమా రేట్లు తగ్గించొచ్చు అని ఒకరు. అసలు సినిమా కూడా నిత్యావసరమే అని ఒకరు. ఇలా వాదాలు ప్రతివాదాలు వినిపిస్తున్నాయి. ఏది మాట్లాడినా సంచలనంగా



మాట్లాడే వాళ్లకు మహా మహా చాన్సు దొరికిందిప్పుడు. అసలు సినిమా నుండి వచ్చినవారే తరువాత అదే సినిమా రంగానికి అన్యాయం చేశారని, ఎన్నో కొత్త రూల్సు పెట్టి దాన్ని దెబ్బ తీశారని సినీ జనం చెబుతుంటారు. అదేం కాదు. వాళ్లకు ఇవ్వవలసిన రాయితీలు ఇస్తున్నాం. ఇంకెన్ని ఇవ్వాలి అని వారికి సమాధానాలు కూడా వచ్చేశాయి. కాబట్టి బయటివాళ్ళ నుండి కానీ, సినిమా నుండే వచ్చిన వాళ్ళ నుండి కానీ కొన్ని పరిస్థితులను సినిమా ఎదుర్కోవడం మామూలే. కరోనా కోరల్లో పడ్డ రంగాల్లో సహజంగానే సినిమా ఉంది. అసలు కరోనాకు ముందు, కరోనా తరువాత అని చెప్పుకునే రోజులు వచ్చాయి. ఇంకా కరోనా మూడో దశ ఒమిక్రాన్ రూపంలో ఉండనే ఉంది. అది పోతూ పోతూ తన ప్రతాపాన్ని ఎలా చూపిస్తుందో అన్న భయం కూడా సినీ జనుల్లో ఉంది. జీవులు బతికి బట్ట కట్టాలంటే మార్పులు చేసుకోక తప్పదని డార్విన్ మహాశయుడు ఎప్పుడో చెప్పాడు. అందుకే సినిమా తాను వెలిగిపోయిన థియేటర్లను వదిలేసి డైరెక్టుగా చూసే వాళ్ళ ఇళ్లకే టీవీల ద్వారా వచ్చేసింది. ఆహార పదార్థాలను చేరవేసే సంస్థల్లాగే డైరెక్టు సినిమాలను కూడా ప్రజల్లోకి తీసుకుపోయే కార్పొరేట్లు వచ్చేశారు. డబ్బు డబ్బును సంపాదిస్తుంది అన్న సూత్రం ప్రకారం అలా సంపాదించే రంగాల్లో సినిమా కూడా ఎప్పటి నుండో ఉంది, ఇకపై ఉంటుంది కూడా. రూపాలు మారొచ్చు అంతే తేడా, మిగతాదంతా సేమ్ టు సేమ్. ఒక సినిమాలో ఓ కమెడియన్ చెబుతుంటాడు. ఇంట్లో తండ్రికి క్యాన్సర్, తల్లికి టీబీ, తమ్ముడికి బ్రెయిన్ ట్యూమర్... ఇలా ఇంకొకరికి వేరే జబ్బు. ఇదేంటి ఒకే ఇంట్లో ఇన్ని రోగాలంటే వాటినే సినిమా కష్టాలంటారని చెబుతాడు. అలా సినిమాలో చూపించే కష్టాలని జోకుగా చెబుతాడు. అలాంటి సినిమాకి ఎన్ని కష్టాలచ్చాయో ఇప్పుడు. అన్ని కష్టాలచ్చినా ఎంతో కష్టపడి సాగుతోంది సినిమా. కష్టాలు సినిమాలకు గాక ఇంకెవరికి వస్తాయి అని కొత్తగా అనుకోవాలి.

# ఆవేదనతో ప్రెస్ మీట్ పెడ్తున్నాం: సీఎల్పీ భట్టి విక్రమార్క




కొత్తగూడెం: పాల్వంచ లో రాఘవ అరాచకాలకు తాళలేక ఆత్మహత్య చేసుకున్న రామకృష్ణ కుటుంబం ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ రాఘవ తండ్రి, పాల్వంచ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వెంటనే రాజీనామా చేసి, తన కొడుకును పోలీసులకు అప్పగించాలి.రాఘవ అరాచకాలకు తాళలేక రామకృష్ణ కుటుంబం పెట్రోల్ పోసుకొని సజీవ దహనానికి పాల్పడి నాలుగు రోజులు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ భేషుగ్గా పనిచేస్తుందని ప్రకటిస్తున్న ప్రభుత్వానికి పరారీలో ఉన్న రాఘవను అరెస్టు చేయడానికి 4 రోజులు ఎందుకు పడుతుంది.నాలుగు రోజులు అవుతుంది రాఘువులు అరెస్ట్ చేయకపోవడం వెనుక ప్రభుత్వమే అతని కాపాడుతున్నదన్న అనుమానాలు కలుగుతున్నాయి. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగూడెంలో రాఘవ అరాచకాలు పెరిగిపోయాయి. రాఘవ అరాచకాలకు పోలీసులు అడ్డుకట్ట వేసి ఉంటే రామకృష్ణ కుటుంబం బతికి ఉండేది. పోలీసులు అధికారులు ఎమ్మెల్యే తనయుడు రాఘవకు తొత్తులుగా ఉండటం వలనే న్యాయం జరగదని భావించిన రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కొత్తగూడెం పాల్వంచలో రాఘవ అరాచకాలపై ఇప్పటికి ఏడు కేసులు ఉన్నాయి. వీటి పై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం చూపిన పక్షపాత ధోరణి వల్ల రామకృష్ణ కుటుంబం బలైంది. రామకృష్ణ సెల్ఫీ వీడియో చూసి రాష్ట్ర ప్రజలు చలించిపోయారు .కొత్తగూడెంలో ఇలాంటి కేసులు 7 నమోదైనాయి. వారంతా వనమా రాఘవ పేరు రాశారు. అయినా పోలీస్ శాఖ చర్యలు తీసుకో లేదు.

రాష్ట్రంలో పోలీస్ శాఖ ఉందా? లేదా..?

ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్న రాఘవను ఎందుకు అరెస్టు చేయలేదు. రెవెన్యూ, పోలీస్ వ్యవస్థ మొత్తం ప్రజలకు సేవచేయడం మరిచాయి. తన పని తాను చేయడం మరిచిన పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పోయింది .ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు, టిఆర్ఎస్ ప్రభుత్వానికి సెకండ్ క్యాడర్ గా వ్యవహరిస్తూ రాష్ట్రంలో ప్రతిపక్షాలు పోరాటం చేయకుండా అడ్డుకుంటున్నారు. రామకృష్ణ మూడో పాప చనిపోయే ముందు.. ఆ పాప ను కాపాడాలని ఘటనా స్థలానికి వెళ్లి సర్కార్ ను కోరాను. ఎయిర్ అంబులెన్సు పంపాలని సీఎస్ ను, కలెక్టర్ ను అడిగితె స్పందించలేదు. ఘటన జరిగిన తర్వాత కూడా రాఘవ అనుచరుల అరాచకాలతో కొత్తగూడెం ప్రజలు భయం భయంతో బతుకుతున్నారు. రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలపైడిజిపి, హెూం సెక్రటరీలను పిలిపించి సీఎం కేసీఆర్ సమీక్ష చేసుకోవాలి. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ అఖిలపక్ష సమావేశం పెట్టాలి. ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్నా ప్రభుత్వం స్పందించకుండా రాఘవను అరెస్టు చేయకుండా కేసు నుంచి తప్పించేందుకు చేస్తున్న కుట్రలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం జిల్లా బంద్ కు పిలుపునిచ్చింది. 24 గంటల్లోగా రాఘవను అరెస్టు చేయకుంటే రాష్ట్ర బంద్ కు కూడా కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇస్తుంది. రామకృష్ణ కుటుంబం ఆత్మహత్యకు కారణమైన రాఘవ ను అరెస్టు చేయకుండా పరోక్షంగా కాపాడేందుకు సహకరిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం పైన గవర్నర్ గారికి ,మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. కొత్తగూడెం పాల్వంచ ఘటనపై ప్రభుత్వం స్పందించకుంటే.... తెలంగాణలో క్షీణిస్తున్న శాంతిభద్రతలను పరిరక్షించాలని కేంద్ర హెూం శాఖ మంత్రిని కలుస్తాం. న్యాయపరంగా పోరాటాన్ని ఉధృతం చేస్తాం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల తో అన్ని వర్గాల ప్రజలు గౌరవంగా బతకాలని రాష్ట్రంలో టిఆర్ఎస్ అరాచక పాలన సాగిస్తాంటే చూస్తూ ఊరుకోం.

# వనమా రాఘవని తక్షణమే అరెస్టు చేయాలి

**వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల**




మధిర జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి కొత్తగూడెంలో రామకృష్ణ కుటుంబం ఆత్మ హత్యకు కారకులైన అధికార పార్టీ నేత వనమా రాఘవని తక్షణమే అరెస్టు చేయాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రిటైర్డ్ సీఐ మద్దెల ప్రసాద రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మధిరలో విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెంలో వనమా రాఘవ కీచక పర్వాలు వేధింపులు తారా స్థాయికి చేరుకున్నాయన్నారు. వనమా రాఘవ వేధింపుల వల్ల ఇప్పటికే అనేక కుటుంబాలు బలి కాగా, మరికొన్ని కుటుంబాలు ఎవరికీ చెప్పుకోలేక మనోవేదనతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆత్మహత్యకు ముందు రామకృష్ణ విడుదల చేసిన సెల్ఫీ వీడియో మానవతావాదుల ను ఎంతో ఆవేదనకు గురి చేసిందన్నారు. సెల్ఫీ వీడియోను ఆధారం చేసుకుని వనమా రాఘవపై హత్య కేసు, ఫోక్సో కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వనమా రాఘవపై గతంలోనే అనేక కీచక ఆరోపణలు ఉన్నాయని, దీనికితోడు మాఫియా చరిత్ర కూడా ఉన్నదని, అధికారులు అప్పుడే చర్యలు తీసుకునిఉంటే ఇప్పుడు మరో కుటుంబం బలికాకుండా ఉండేదన్నారు. కొత్తగూడెంలో వనమా రాఘవ కీచక పర్వాలపై సీనియర్ ఐపీఎస్ అధికారి చేత విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వనమా రాఘవ కొత్తగూడెంలో మాఫియాగా తయారయ్యారనిఆయన ఆరోపించారు. రామకృష్ణ కుటుంబం ఆత్మహత్యకు బాధ్యత వహిస్తూ వనమా వెంకటేశ్వరరావు తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతల ఒత్తిడికి తలొగ్గి వనమా రాఘవ అరెస్టు చేయకపోతే వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో వనమా రాఘవ అకృత్యాలపై వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## మాటూర్ హైస్కూల్ లో ఘనంగా రైతు బందు సంబరాలు




మధిర జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలం మాటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు సంబరాల వేడుకలలో భాగంగా మాటూరు హైస్కూల్ లోని 8,9,10వ తరగతి విద్యార్థులకు రైతు బంధు పథకం అమలు, తెలంగాణ రాష్ట్రం వచ్చాక వ్యవసాయంలో వచ్చినటువంటి మార్పులపై వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించి బహుమతులు అందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమా చార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించదానికి విచ్చేసినటువంటి మాటూరు %రాజూ% దోమాల నిఖిత మాట్లాడుతూ గతంలో కంటే ఇపుడు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యవసాయం చేయడం సులువుగా మారింది. కావున రైతులందరు కొత్త పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడి సంధించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమం ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, మేడిశెట్టి నాగేశ్వరావు,పూల వెంకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన క్యాలెండర్ ఆవిష్కరణలో తహసీల్దార్ అనిత, ఎంపీడీవో మహేష్ బాబు



ఇబ్రహీంపట్నం జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి : గురువారం నాడు మండల రెవెన్యూ కార్యాలయం లో తహసిల్దార్ కర్ర అనిత మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో మహేష్ బాబు ప్రజా పాలన 2022 దైనందిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ మొదటి, రెండవ వేవ్ లలో పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. రాబోవు 45రోజుల్లో వైరస్ వ్యాప్తి మరింత ఉధృతంగా ఉండే అవకాశం ఉన్నందున విధిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని వారు సూచించారు. జర్నలిస్టులు నిత్యం ప్రజల మధ్యే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకు వెళుతూ అక్షరాన్ని ఆయుధంగా మార్చి ప్రతిభను కనబరుస్తున్న ప్రజాపాలన దినపత్రిక సేవలను కోనియాడారు. క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీవో సురేష్ బాబు, ఏపీడి సత్రియా నాయక్, డిఆర్డిఏ కోర్టు డైరెక్టర్ శ్యామల, పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, దండే శ్రీశైలం, నరాల స్వామి, బూడిద జన్మన్ రెడ్డి,ఎండి. షఫీ, ఎన్ను ప్రకాశ్ రెడ్డి, చెరుకూరి మల్లేష్, పసునూరు వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీలు, తహసిల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం అవిష్కరణ



జన్నారం రూరల్, జనవరి 6, ప్రజాపాలన: మండలంలోని చింతగూడ గ్రామంలో ఎర్పాటు చేసిన బాబాసాహెబ్ డాక్టర్ బీఅర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం గ్రామ సర్పంచ్ అరె జ్యోతి వైస్ ఎంపిపి సుతారి వినాయ్ లు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు, బలహన వర్గాల అత్యున్నత కోరకు డాక్టర్ బీఅర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేని దని గ్రామంలో ఆ మహనీయుని విగ్రహము ఎర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రజిడెంట్ నిరటి భరత్ కూమర్,జిల్లా లీటర్లులీటర్లు, శరత్ బాబు, ప్రబుదాస్, తాళ్లాపల్లి రాజేశ్వర్, ఇందయ్య,దళిత సేనా జిల్లా ప్రజిడెంట్ గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు అందజేత



ఇబ్రహీంపట్నం జనవరి 6ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన 106 మంది దివ్యాంగులకు తన స్వంతనిధులతో ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వార కృత్రిమ అవయవాలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్మంచిరెడ్డి కిషన్ రెడ్డి .పదిమంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు,వివిధ కృత్రిమ పరికరాలతోపాటు, ఉచిత బస్ పాస్ లు అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి ఎంపిపి కృపేష్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, , డిపో మేనేజర్ బాబునాయక్ ,వి. హెచ్. పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలె జంగయ్య, కౌన్సిలర్లు నల్లబోలు మమత, భర్తాకి జగన్, నాయకులు మల్లేష్ యాదవ్, జెర్కోని రాజు, పాతూరి రాజేష్ గౌడ్, నిట్టు జగదీష్ పాల్గొన్నారు.

## పాఠశాల కళాశాల వద్ద విద్యార్థులకు టీకాలు: దేవరుప్పల



హైదరాబాద్ 06 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థలకు జనవరి 8 నుండి 16 వరకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. జనగాం జిల్లా దేవరుప్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో 15-18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు పాఠశాల మరియు కళాశాలల్లో టీకాలు వేయడం జరుగుతుందని వైద్య అధికారి డాక్టర్ కిషోర్ తాల్క తెలియజేశారు. కడవెండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్థానిక సర్పంచ్ శ్రీమతి బేతిలినా రెడ్డి ఆధ్వర్యంలో టీకాలు వేయడం జరిగిందన్నారు. అదేవిదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాధపురం లో కూడా అర్హత గల విద్యార్థులకు టీకాలు వేయడం జరిగిందని దేవరుప్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి తెలిపారు. మండలంలోని విద్యార్థులకు టీకా టార్గెట్ ను పూర్తి చేయడానికి తగిన ఏర్పాట్లు చేశామన్నారు.

## పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మేకవనంపల్లి సర్పంచ్ పట్లోళ్ల శశిధర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 06 జనవరి ప్రజా పాలన : పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మేక వనం పల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు గురువారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేక వనం పల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు ప్రకృతి వనం లో మరుగుదొడ్డి నిర్మాణం పనులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేక వనం పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు గ్రామంలో ప్రతిరోజు ఒక వార్డు చొప్పున తిరిగి సమస్యలు తెలుసుకుంటున్నాను అన్నారు. ప్రతి వార్డు లో మురికి కాల్వలను శుభ్రం చేయించే పనులను నిరంతరంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు మోరీ లో నుండి తీసిన చెత్తాచెదారాన్ని ఆరిన పిదప కంపోస్టు షెడ్ కు తరలిస్తున్నామని వివరించారు పల్లె ప్రకృతి వనం లో కనీస సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాహితీ కార్యదర్శి శ్రావణి కారోబార్ కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి అయ్యప్ప దేవాలయంలో భజన



మధిర జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధిస్వామి శరణం ,శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం, మధిర నందు ఈరోజు బుధవారం సందర్భంగా శ్రీ స్వామి అయ్యప్ప వారి భజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .తదుపరి శ్రీ దేవిశెట్టి రంగా రావు చే భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది .ప్రతి బుధవారం రాత్రి 7:30 కు శ్రీ స్వామి అయ్యప్ప వారి భజన 8 గంటల 45 నిమిషములకు హరిహరాసనం తదుపరి బిక్ష కలదు.కావున భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు ., శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం మధిర. వారు ప్రతిబుధవారం సందర్భంగా సాయంత్రం పూట అయ్యప్ప స్వామి భజన మండలి వారిచే భజన కార్యక్రమం జరుగుతుందని భజన నీ తిలకించి స్వామి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు తీసుకొని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## నేలకొండపల్లి మండలంలో లో ఘనంగా రైతు బందు సంబరాలు..



పాలేరు జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి : నేలకొండపల్లి, జనవరి 5: రైతు బందు ప్రారంభమై నాలుగు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో బంధ ్ వాం ం మండలంలోని చెరువుమాదారం రైతు వేదిక వద్ద రైతు బందు సంబరాలను ఘనంగా నిర్వహించారు. తొలుత రైతు వేదికను మామిడి తోరణాలతో అలంకరించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు సభ్యులు దీరావత్తు శాంతి, నేలకొండపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, గ్రామ రైతు బందు సభ్యులు ఎనికే జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాచుపల్లి లో ఘనంగా రైతుబంధు వారోత్సవాలు



కొడిమ్యాల జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం లో ఎంపీపీ స్వర్ణలత ఆధ్వర్యంలో ఘనంగా రైతుబంధు వారోత్సవాలు ప్రారంభించారు. వాకిళ్ళలో రైతులు కె సి ఆర్ జై జవాన్ జై కిసాన్ రైతు బొమ్మలు ముగ్గులు వేసినారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతులకు రైతుబంధు ఇచ్చి పెట్టుబడి సహాయం చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి పార్లపల్లి జ్యోతి ఏ ఈ ఓ మంజుల సింగిల్విండో చైర్మన్ రాజా నర్సింగరావు సర్పంచ్ అంబటి లత తిరుమలేష్ మరియు మండల ఉపాధ్యక్షుడు రోడ్ల శరత్ ఉప సర్పంచ్ నర్సయ్య నాచుపల్లి రైతు అధ్యక్షుడు సంజీవ రావు జిల్లా నాయకుడు గాజుల నరేష్ టి పోశయ్య దేవస్వామి వడ్లకొండ దశరథం తదితరులు పాల్గొన్నారు.

## ద్యాచారం గ్రామంలో రైతుబంధు వారోత్సవాలు

**సర్పంచ్ ఎల్లనోల్ల అంజయ్య, ఎఈఓ పావని**



వికారాబాద్ బ్యూరో 06 జనవరి ప్రజాపాలన : 232 మంది రైతులకు 32 లక్షల 71 వేల 5 వందల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయని ద్యాచారం సర్పంచ్ ఎల్లనోల్ల అంజయ్య, ఎఈఓ పావనిలు సంయుక్తంగా తెలిపారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని ద్యాచారం గ్రామంలో రైతుబంధు వారోత్సవాలు, యాసంగి పంటల నమోదు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడులకు ఇబ్బంది కలుగకుండా సిఎం కెసిఆర్ ముందు చూపు దార్శనికమని కొనియాడారు. యాసంగిలో వేసే పంటలను నమోదు చేసుకోవాలని సూచించారు. యాసంగిలో చనిగె, మక్కజొన్న, జొన్న తదితర పంటలను నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ళ ప్రభులింగం, వడ్ల అనంతయ్య, చాకలి అంతయ్య, అల్లీపురం మైసయ్య, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ పారదర్శకం: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 06 జనవరి ప్రజాపాలన : ఉపాధ్యాయుల అన్ని కేటగిరిలలో బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిఖిల తెలియజేసినారు. గురువారం స్థానిక డిపిఆర్సి భవనములో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా విద్యా శాఖ అధికారిణి రేణుకదేవిలతో కలసి కలెక్టర్ ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం మూడు విడతలుగా మంగళవారం రోజు (18) మందికి, బుధవారం (58) మందికి గురువారం (877) మందితో కలిపి జిల్లాలో మొత్తం (953) మందికి ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం



బీరుపూర్, జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల కేంద్రంలో రైతుబంధు సంబరాలు రైతులు ఘనంగా నిర్వహించారు. గుర్రాల రాజేందర్ రెడ్డి పొలంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రైతుబంధు సంబరాలు చేసుకున్నారు. జిల్లా సభ్యుడు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అన్నారు. రైతును ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం 24 గంటల ఉచిత విద్యుత్ సాగునీరు పెట్టుబడి సాయం ఎకరానికి 10 వేలు రూపాయలు అందిస్తు రైతుబంధు సాయం 50 వేల కోట్లుకు చేరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు ఫోరం అధ్యక్షులు జోగినిపెల్లి సుధాకర్ రావు సింగిల్ విండో అధ్యక్షులు ఏలేటి నర్సింహరెడ్డి ఏఈఓ వెంకటేష్ రైతుబంధు కన్వీనర్ సాయిని తిరుపతి ఉప సర్పంచ్ ఏలూరి గంగారెడ్డి కాలగిరీ గంగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కాలగిరి నరేశ్ రెడ్డి గంగదరి గంగారాజం కాయితి శేఖర్ రెడ్డి రైతులు రాజేశం మల్లయ్య 50 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## బీరుపూర్ మండలంలో రైతుబందు సాంబరాలు విజయవంతం చేయండి



బీరుపూర్, జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలో రైతువేదిక భవనంలో స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు రైతుబంధు వారోత్సవాలు జనవరి 9వ తేదీన మండలంలో అన్ని గ్రామాలలో సంబరాలు నిర్వహించడానికి మండల ప్రజా ప్రతినిధులు రైతుబందు సమితి కన్వీనర్లు గ్రామశాఖ అధ్యక్షులుతో చర్చించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెరాస నాయకులు నిర్ణయించారు. రైతుబందు వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కెడిసిసి డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావ్ కొలుముల రమణ నారపాక రమేష్ సర్పంచులు నల్ల మహిపాల్ రెడ్డి పర్వతం రమేష్ ఘర్షకుర్తి రమేష్ చిక్రం మారుతి చుంచు నరేందర్ ఏసు గంగరాజం కృష్ణారావు ఎంపీటీసీలు గ్రామశాఖ అధ్యక్షులు రైతుబంధు సమితి కన్వీనర్లు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం పాల్వంచ పట్టణ ప్రసిడెంట్ నూకల రంగారావు గారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు టేకులపల్లి సొసైటీ చైర్మన్ "లక్కినేని సురేందర్" గారు మాట్లాడుతూ 03.01.22 తేదీ నాడు పాత పాల్వంచ వాస్తవ్యులు రామకృష్ణ గారి కుటుంబం అగ్నికి ఆహుతి అయిన విషయం తెలిసిందే వారి మరణనానికి ముఖ్య కారకుడు వనమా రాఘవేంద్రరావు అని అందరికి తెలిసి కూడా ఇంకా పోలీసులు ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు ఒక కుటుంబం ఎంత మనస్థాపానికి గురి అయి ప్రాణాలు వదిలరో ఆలోచించాలని ఇలాంటి దుర్మార్గుడిని ఇలానే వదిలేస్తే మహిళలకు రక్షణ కరువు అవుతుంది తండ్రి కొడుకులది మరియు వీరిని చూసుకొని వీరి చెంచాల అద్దు అదుపు లేకుండా వారి ఇష్టానుసారంగా హిట్లర్ లాగా వేవాహరిస్తున్నారు %తీం% పార్టీ కి ఏ మాత్రం దయ జాలి కరుణ అనేది ఉంటే తక్షణం వనమా వెంకటేశ్వరవు ని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి కొడుకు రాఘవేంద్రరావు పోలీసు వారు తక్షణం కస్టడీ లోకి తీసుకొని వారి కుటుంబానికి నాయ్యం జరగాలంటే వారి ఆత్మ లు శాంతించాలంటే రాఘవేంద్రరావు కి శిక్షపడలని మరల ఇలాంటివి పురరావృతం కాకుండా పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని రాఘవేంద్రరావు అరెస్ట్ విషయం లో డీజీపీ గారు ప్రత్యేక చర్య తీసుకోవాలి రేపు అనగా 07.01.22శుక్రవారం నాడు కొత్తగూడెం నియోజకవర్గము మొత్తం కూడా బందు నిర్వహిస్తున్నము బందుకు అఖిలపక్షం తో పాటు నిర్వహిస్తామని లక్కినేని సురేందర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమము లో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య.జిల్లా కాంగ్రెస్ నాయకులు:నాగ సీతారాములు.పాల్వంచ సభ్యత్వ నమోదు పట్టణ ప్రసిడెంట్:కాపా శ్రీనివాసరావు.పాల్వంచ మైనార్టీ పట్టణ ప్రసిడెండ్:చంద్ పాషా.యూత్ భాను తేజ. భూక్య రాములు నాయక్.బీసీ సెల్ నాయకులు:లోగాని మురళి.రమేష్.ప్రసాద్.కౌన్సిలర్:తంగేళ్ళ లక్ష్మణ్.కాంగ్రెస్ నాయకులు:లక్కినేని సాయి.లాల్ సింగ్ నాయక్.దొంతు రవి.సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



బీరుపూర్, జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి జీవన్ రెడ్డి ఆయురాగ్యాలతో ఉండాలని కోరారు. సీనియర్ బీజేపీ నాయకుడు బైరవేని సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మ రమేష్ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు పార్టీ అధ్యక్షుడు చేరిపూరి శుభాష్ యాదవ్ ఎంపీటీసీలు అడెపు మల్లీశ్వరి రంగు లక్ష్మణ్ గుడిసె జితేందర్ యాదవ్ సింగిల్ విండో పొల్సాని నవీన్ రావు ఏనుగు జోగి రెడ్డి తిరుపతి మెండు శ్రీనివాస్ జక్కుల వెంకటేష్ బర్ల లక్ష్మీనారాయణ బదినపెల్లి శంకర్ సుద్దాల తిరుపతి పల్లికొండ శ్రీనివాస్ సల్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాలి ఆధ్వర్యంలో ఐ సి ఎం ఆర్ టీం తరపున వైద్య పరీక్షలు



ఎర్రుపాలెం డిసెంబర్ ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని ఇనగాలి గ్రామంలో డాక్టర్ బాలి ఆధ్వర్యంలో ఐ సి ఎం ఆర్ టీం తరఫున మండలంలోని సబ్ సెంటర్ అయినా ఇనగాలి గ్రామం లో ఉన్న ప్రతి ఒక్కరికి బ్లడ్ శాంపిల్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జిల్లా తరపున ఒక టీం ని ఏర్పాటు చేశామని, ఈ టీం మండలంలోని ఒక గ్రామాన్ని ఎంచుకుని గ్రామంలో ఉన్నటువంటి ప్రజల యొక్క బ్లడ్ శాంపిల్ ని తీసుకుంటున్నామని, కోవిడ్ వచ్చి తగ్గిన వారి శాంపిల్ కూడా తీసుకుంటున్నామని, 20% కంటే తక్కువగా ఉంటే వారికి వ్యాక్సిన్ ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ సంపత్, గ్రామ సర్పంచ్ ఎర్రమల వెంకట్ రెడ్డి, సెక్రటరీ రాజ్యలక్ష్మి, బనిగండ్లపాడు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ రాజు, డాక్టర్ సుధాకర్, సూపర్ వైజర్ కోట వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ కొత్తపల్లి సుధాకర్, ఏ ఎన్ ఎం భవాని, ఆశా వర్కర్లు నాగమణి, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## "వనమా ఇంటిని ముట్టడించిన జీజేపీ శ్రేణులు"



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని పాత పాల్వంచ లో గల కొత్తగూడెం శాసన సభ సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఇంటిని ఈ రోజు బీజేపి పార్టీ ముట్టడించి ధర్నా నిర్వహించారు.రామక్రుష్ణ సజీవదహనం కేసులో రామక్రుష్ణ సెల్ఫీ వీడియో సంచలనం సృష్టించింది. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ వనమా రాఘవ ను ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.పంచాయితీల పేరుతో దగ్గరకు వచ్చిన రామక్రుష్ణని అతని భార్యను పంపిస్తే నే నీకు న్యాయం చేస్తాననడం మానవ మ్రుగంలా ప్రవర్తిస్తుంటే పోలీసులు అరెస్ట్ చేయకుండా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.ఇలాంటి కామాంధులను ఊరి నుండి బహిష్కరించాలని ఆవేశభరితంగా తెలిపారు.పార్టీ కార్యకర్తలు వనమా ఇంటి వద్ద వున్న ప్లెక్సీలను చించి వేసారు.పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేసి పాల్వంచ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా కొంత ఉద్రుక్త వాతావరణం నెలకొంది.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు ముట్టడి కార్యక్రమం లో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పోనిసెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగేల గ్రామంలో రైతుబందు వారోత్సవాల సంబరాలు



బీరుపూర్, జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ మంగేల గ్రామంలో రైతుబందు పథకం ప్రారంభమైనప్పటి నుండి పంట పెట్టుబడి కోసం రైతుల బ్యాంకు ఖాతాల్లో వేస్తున్న నగదు జనవరి 10 తేదీ నాటికి 50 వేల కోట్లకు చేరనున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు రైతుబంధు వారోత్సవాలు మంగేల గోండుగూడెంలోఘనంగా నిర్వహించారు. మహిళలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుంచు శారదనరేందర్ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మన్ రావు వ్యవసాయ అధికారిని అనూష ఏఈఓ శిరీష ఉప సర్పంచ్ దుంపేట వెంకటేష్ గ్రామశాఖ అధ్యక్షుడు రాస శంకర్ ఎస్టి మండల అధ్యక్షుడు పుర్క రామచందర్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి డిగ్రీ కాలేజీలో రైతు బంధు సంబరాలలో భాగంగా వ్యాస రచన పోటీలు



జగిత్యాల, జనవరి 06 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ శ్రీ వైష్ణవి డిగ్రీ కాలేజీలో టిఆర్ఎస్ నాయకులు బోగోజి.ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు బంధు సంబరాల్లో భాగంగా విద్యార్థుల కు వ్యాస రచన పోటీలు నిర్వహించగా విద్యార్థులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ బహుమతులు ప్రదానం చేసినారు. అనంతరం కాలేజీ నూతన సంవత్సర క్యాలెండర్ నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ బొడ్ల.జగదీష్, కరస్పాండెంట్ చెట్ పల్లి సుధాకర్, నాయకులు తొలి ప్రేమ శ్రీనివాస్, లవంగ రాజేందర్, సంతోష్, పాలోజు. సత్యం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి బండి సంజయ్ ని విడుదల చేయాలి: 317 జివోను సవరించాలి



సారంగాపూర్, జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన జి.ఓ నంబర్ 317 ను వెంటనే సవరించాలని మరియు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై అక్రమ కేసులు బనాయించి రిమాండ్ కు తరలించడం తెరాస ప్రభుత్వ పిరికిపందా చర్య అని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బండి సంజయ్ ని వెంటనే విడుదల చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు జిల్లా దిశ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పెంబట్ల గ్రామం హైస్కూల్ ఆవరణలో (స్వచ్ఛ భారత్) నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షుడు దీటి వెంకటేష్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సంతోష్ బాధినేని శేఖర్ వంగపెల్లి పవన్ బొడ్డుపెల్లి శేఖర్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 న మాదిగ విద్యార్థుల గర్జనను విజయవంతం చేయాలి




బీరుపూర్, జనవరి 06 (ప్రజాపాలన ప్రతినిధి):ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో బీజేపీ తీవ్ర నిర్లక్షానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 12న ఛలో హైదరాబాద్ మాదిగ విద్యార్థుల గర్జన సభను విజయవంతం చేయడానికి గ్రామ గ్రామాన మాదిగ విద్యార్థులు సన్నద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ విభాగాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ యువసేన మండల ఇన్చార్జి మోతే సుధాకర్ మాదిగ సుద్దాల తిరుపతి మోతె ప్రభాకర్ పూడూరి రమేష్ మోతె ముత్యం నర్సయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## లిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



ఇబ్రహీంపట్నం జనవరి 6ప్రజాపాలన ప్రతినిధి :గురువారం రోజు యాచారం మండలం పరిధిలో కొత్తపల్లి గ్రామంలో లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శాల ప్రారంభించడం జరిగింది. కొత్త పల్లి సర్పంచ్ హబీబ్ ఉప సర్పంచ్ కావాలి జగన్ ఎంపిటిసి సుమతమ్మ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సేవలను అందించడంలో లిమ్స్ హాస్పిటల్ యజమాన్యం వివిధ మండలాల్లో క్యాంపే ఇయన్ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తూ ఆస్పటల్ కు నూతన సంవత్సర సందర్భంగా ఎలాంటి జబ్బులు అయినా అవలీలగా నయం చేసే విధంగా లిమ్స్ హాస్పిటల్ కృషి చేస్తుందని అని గ్రామ సర్పంచ్ హబీబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు వైద్య బృందం డాక్టర్ రామ్ రాజ్ విశ్వనాథ్ దినేష్ తేజ నరేష్ ఆనంద్ రానా మేనేజర్ కాలే భాష శ్రీను పాల్గొనడం జరిగింది పేషెంట్లు మూడు వందల మంది పాల్గొనడం జరిగింది.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహార్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోద మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## బాధ

పేదరికం మానసికమైనది. సాపేక్షమైనది. ఎవరో గుర్తు చేసేదాక, ఎవరినో చూసి బాధపడేదాక అది పేదరికమని తెలియదు. మేము పేదరికంలోనూ ఎంతో ఆనందంగా ఉండేవాళ్ళం. పేదరికం నీవు పేదవు అని చూసే అనాదరణతోనే పేదరికం పేరిట మానసికంగా అణచివేయడం మొదలవుతుంది. ఆకలి, పేదరికం, వివక్ష, అవమానం, అల్పత్వభావన, సాపేక్షికమైనవి. తమకన్నా ఉన్నవారు ఎదురయ్యేదాకా వారి ఆనందానికి అడ్డమే ఉండదు. ఇతరులతో పోల్చి చూసుకోవడం వల్ల వచ్చే బాధలే ఎక్కువ. వారి జీవితాల్లోకి యితరులు ప్రవేశించాకే గిరిజనుల ఆనందం ఆవిరైపోవడం మొదలైంది. నా జీవితంలోకి నా ఆర్థిక సాంస్కృతిక స్థాయికి మించినవాళ్ళు ప్రవేశించడం మొదలయ్యాకే, నా చుట్టూ వుండడం వల్లే నా ఆనందం తరిగిపోవడం మొదలైంది.

కల్సి ఆడుకునే మాలో కొందరు ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పిల్లలుండేవారు. పట్వారి, వైద్యుల పిల్లలుండేవారు. వెలమ రెడ్ల దొరల పిల్లలుండేవారు. వాళ్ళ యిళ్ళల్లో పాలేరుపని, పాచిపని చేసే వారి పిల్లలుండేవారు. చిన్న కులం అని ఆ తర్వాత చెప్పబడ్డ వారి పిల్లలుండేవారు. వారందరిలో తండ్రిలేని పిల్లవాడిని నేనొక్కడినే. బిల్డింగ్ ఆవరణం మా ఆటస్థలంగా ఉండేది. అందులో సున్నం కట్టిన పాతబడ్డ డంగు ఉండేది. సున్నాన్ని రుబ్బిన రాయిని మేం నెట్టాలని ఎంతో ప్రయాసపడేవాళ్ళం. అందరం కల్సి ఎన్నో ఆటలు, సున్నం కాల్చడానికి గాలితిప్పే పాత ఫ్యాన్ డ్రమ్ము తిప్పుతూ ఎన్ని ఆటలో. ఆడపిల్లలతో ఆడితే ఆడోల్లల్లో బోడక్క అని హాస్యమాడేవారు. గేలి చేసేవారు. తల్లిదండ్రుల హోదాలు మా స్నేహాన్ని అడ్డగించలేదు. అందరం ఎంతో హాయిగా ఆడుకునేవాళ్ళం. కోతికొమ్మచ్చి, వీపు వెనక దస్తీ వేసి పరుగులు తీయడం నిలుచుంటే పరిగెత్తి ముట్టుకోవడం – ముట్టుకునే లోపు గబాలున కూర్చోవడం. వీపుమీంచి దూకడం, తలభూమికి ఆన్చి గడ్డిలో యిసుకలో దొమ్మరిగడ్డలు వేసి వెల్లకిలా పడడం. అంగీ వెనక కాగితానికి రంధ్రం చేసి తోకలా తగిలించడం – డ్రామా డైలాగులు కొట్టడం – చిన్నచిన్న నాటికలు వేయడం – ఎన్ని ఆటలో. మాతో ఆడుకున్న పిల్లలు యిపుడు కొందరు ఎక్కడున్నారో తెలియదు. మరికొందరి హోదా పెద్దది కావడంవల్లో ఏమో క్రమంగా దూరం పెరిగింది. పెళ్ళయిన ఆడపిల్లలు నాటేసిన మొక్కల్లా ఏయింటికెళ్ళారో ఆ యింటి వృక్షాలై ఎదిగి పోయారు.

ఐదో తరగతిలో ఇంగ్లీషులో వున్న ఒక పాఠం ఇప్పటికీ గుర్తు. ఎవరు ఎక్కువ దానం చేశారు అనే అంశానికి సంబంధించిన పాఠం అది. ఆ కథలో ఊర్లో స్కూలు నిర్మించడానికి విరాళాలు సేకరించారు. వున్న వాళ్లు వున్నంతలో ఇచ్చారు. లేనివాళ్లు ఎంతోకొంత ఇచ్చారు. ఒక ముసలమ్మ తన మొత్తం ఆ రోజు కూలి విరాళంగా ఇస్తుంది. ఆ రోజు తిండి లేక ఉపవాసం ఉంటుంది. ఎవరు ఎక్కువ విరాళం ఇచ్చారు అని ప్రధాన ఉపాధ్యాయుడో, ఆ ఊరి పెద్దో చర్చిస్తూ ఉపవాసం వుండి వున్నదంతా ఇచ్చిన ముసలమ్మే అందరికన్నా ఎక్కువ విరాళం ఇచ్చింది అని చెప్పి ఆమెను గౌరవించారు. దాంతో అందరిలో చర్చ మొదలవుతుంది. మీలో ఎవరు ఆ పూటకు కూడా మిగలకుండా ఉపవాసం వుంటూ విరాళం ఎవరు ఇచ్చారో చెప్పండి అని ప్రశ్నించారు. అలా చర్చలో అందరికన్నా ఎక్కువ విరాళం ముసలమ్మే ఇచ్చిందని అంగీక రిస్తారు. ఈ కథ నన్ను బాగా ఆకర్షించింది. అందులో గల త్యాగం, కమిట్‌మెంట్ ఆనాటి వయస్సుకు అర్థం కాకపోయినా దాని భావం అంతస్సారం లీలగా హృదయంలో బలంగా నాటుకుపోయింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజె సంబురాలు

హైదరాబాద్: చిన్న పత్రికలను ఆర్థికంగా ఆదుకునే విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రకటనల జారీ నిర్ణయం ప్రకటించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం, తెలంగాణ ఎంప్యానల్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు కృతజ్ఞత తెలిపే సభ జరుగుతుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, తెలంగాణ ఎంప్యానల్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు తెలిపాయి.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు దాతల సహకారంతో అన్నదాన వితరణ



మధిర జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సాయి సన్నిధి లో గురువారం,పుష్య మాసం శ్రీ దివ్య షిర్డీ సాయిబాబాదేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలునంబూరు శ్రీహరి , రేణుక, నంబూరు వేణుగోపాల్, శిరీష దొండపాటి రమేష్, నాగమణి, సాయి కిరణ్బలవాది ఝాన్సీ రాణి జ్ఞాపకార్థంచే అన్న ప్రసాదం వితరణ చేసినారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గురువారం నాడు సాయి సన్నిధిలో కుటుంబ సమేతంగా వచ్చి ఈ అన్నదానం కార్యక్రమం లో పాల్గొని పలువురికి అన్నదాన వితరణ చేసి అన్నంపరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయడం వల్ల మా కుటుంబం సాయి కృప ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి గురువారం జరిగే మహా అన్నదాన కార్యక్రమం అనంతరం సాయంత్రం సాయి భక్తి మండలి సాయి భజన కార్యక్రమం జరుగుతుందని విభజనలో భాగంగా పల్లకి సేవ స్వామివారి ఉత్సవం కార్యక్రమం జరుగుతుందని దీన్ని అందరూ పాల్గొని సాయి కృపకు పాత్రులు అవుతారని వారు తెలిపారు అద్దే విధంగా సాయి భక్తులు దాతల సహకారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరగడం దాతలకు అభినందనల్ను కమిటీ వారు తెలుపుతూ ఓం సాయిరా ఈ కార్యక్రమం దిగ్విజయ చేసినందుకు భక్తులకు అర్చకులకు స్టేవా కార్యక్రమాలు ఆలయ కమిటీ వార్ను అభినందించారుఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు నంబూరు శ్రీహరి, దొండపాటి రమేష్, సత్యవతి,పబ్బతి నాగేశ్వరరావు, సత్యవతి, భక్తులుచే అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పా సాయంత్రం పల్లకి సేవ ఉత్సవం కార్యక్రమలో లో భజన నిర్వహించేవారు కోటేశ్వరరావు రాజు శ్రీనివాస్ శిరీష నాగేంద్రశ్రీనివాస్ పుణ్యవతి సాయి భజన మండలి పాల్గొన్నారు

## అళ్ళపాడులో ఏపీజీవీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



బోనకల్, జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఏపీజీవీబీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన ఆళ్లపాడు గ్రామంలో జరిగిన బ్యాంకు అవ్వగహన ఖాతాదారులు రైతుల రుణాలపై అవగాహన సదస్సు కల్పించి రైతుల కోసం నాబార్డ్ సహకారంతో ఏపీజీవీబీ స్కీముల పై కళాజాత ఏపీజీవీబీ కలకోట బ్రాంచ్ గల ఆళ్లపాడు గ్రామంలో రైతులతో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. పర్యవేక్షణలో కళాబృందం వారు విభూతి శ్రీనివాసరాజు, విభూతి రాజారామ్ బృందంచే కళాజాత ప్రదర్శనలు జరిగింది. ప్రజలను ఆకట్టుకునే విధంగా మ్యాజిక్ షో మరియు పాటలు మాటలు హస్య లహరి తో బ్యాంకింగ్ యొక్క పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ బ్యాంకింగ్, నగదు రహిత లావాదేవీలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం సభలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు గ్రామ రైతులకు బ్యాంకుల సేవలు వినియోగించే విధంగా బ్యాంకు సిబ్బంది రైతులకు సహకరించాలని రుణాలపై అవగాహన కల్పించాలని బ్యాంకు రుణమాఫీ ఇచ్చి ఉంటే రైతులకు నష్టం జరిగేది కాదని రుణమాఫీ వచ్చిందనే నెపంతో బ్యాంకు ఖాతాదారులు బ్యాంకుల వద్ద కు రాకుండా రైతులు రెన్యువల్ చేసుకోకుండా నష్టపోయారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని 2019లో నుండి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు అయితే రైతులు వడ్డీ లు కట్టుకునే అవగాహన కల్పించి ఉంటే నష్టపోయి ఉండేవారు కాదని ఆయన తెలియజేశారు. బ్యాంకు రుణ మాపి రానప్పటికీ రైతులు అపోహలు చెందినారని గుర్తు చేశారు బ్యాంకు వారిని ఇతర బకాయిపడ్డ మొండి బాకాయి లు సెటిల్మెంట్ రుణాలు చేయించి గ్రామ రైతులకు లబ్ధి చేకూర్చాలని ఆయన కోరారు . ఆలాగే కొత్తగా పాస్ బుక్ వచ్చిన వారికి రుణాలు ఇవ్వాలని కొరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బ్యాంకు మేనేజర్ బి ప్రదీప్ కుమార్ ,బ్యాంకు సిబ్బంది శ్రీనివాస రావు, వివో ఏ లు బ్యాంకు మిత్ర రైతులు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం రైతు వేదికలో రైతుబంధు సంబరాలు...



ఎర్రుపాలెం డిసెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: రైతు బందు సంబరాలు లో భాగంగాఎర్రుపాలెం రైతువేదిక దగ్గర జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొదటిగా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి మండల ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష, జెడ్ పి టి సి శీలం కవితి, ఎర్రుపాలెం సర్పంచ్ అప్పారావు, ఎం పి టి సి షేక్ మస్తాన్ వలి కత్తులు, సోసైటి చైర్మన్ ముల్పూరి శ్రీనివాస రావు, పాలభిషేకంచేసినారు. అనంతరం ఎంపీపీ దేవరకొండ శిరీష మాట్లాడుతూ రైతులకు ఇది ఒక వరం అని, కరోనా కష్టకాలంలో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని రైతుబంధు తో వారిలో భరోసా కలిగింది అని, ఒక రైతు బంధు కిందనే 50వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో చేరుతున్నాయి అని, ఈ విధంగా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదని గుర్తు చేశారు. ఈకార్యక్రంలో భీమవరం ఎం పి టి సి సంకాంత్రి క్రిష్ణారావు, పెద్ద గోపవరం ఎం పి టి సి సగ్గుర్తి కిషోర్ బాబు, సర్పంచులు పురుషోత్తం రాజుగారు, కోట శ్రీనివాసరావు, సర్పంచ్ యరమల రేణుక, కత్తి నాగమ్మ, సర్పంచ్ గోపాలరావు, రాము, సోసైటి చైర్మన్ అనుమోలు సాంబశివరావు, మీనవోలు సోసైటి ఛైర్మన్ కుడుముల మధన్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, కోల్లు శ్రీనివాసరావు, దేవరకొండ రవి, నంద్రు రవి, తక్కెళ్ళ పాటి వెంకటేశ్వర్లు, షేక్ బాజీ, షేక్ హుస్సేన్, మీనవోలు హుస్సేన్, రైతు సంఘం నాయకులు బొర్ర మురళి మోహన్ రావు, బుర్ర నారాయణ, ఎస్సీ సెల్ భాస్కర్, ప్రకాష్ మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## లి చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజీత్ రెడ్డి సతీమణి సీతా రంజీత్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 06 జనవరి ప్రజాపాలన : విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తామని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజీత్ రెడ్డి సతీమణి సీతా రంజీత్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఆర్.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొనేందుకు పాఠశాలలోని విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు ఆర్ ఆర్ ఫౌండేషన్ మెమొంటో, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సీతా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు పోటీతత్వం కలిగి ఉండాలని అప్పుడే జీవితంలో అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని గెలిచినట్టే నని అన్నారు. ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అలాగే చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు సొంత నిధులతో అంబులెన్సులను, వికలాంగులకు ట్రైస్కూటర్స్ పంపిణీ చేశామని కరోనా సమయంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబితా ఆనంద్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్ మల్లేపల్లి నవీన్, ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామంలో రైతుబంధు సంబరాలు




మధిర జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధి : మధిరమండల పరిధిలోని సిరిపురం క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు రైతుబంధు సంబరాలను రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు చావా వేణు ఆధ్వర్యంలో సర్పంచ్ కనక పూడి పెద్ద బుచ్చయ్య రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబంధు సహాయం 50 వేల కోట్లు మైలురాయి నీ దాటటం ప్రతి రైతు ఆనందించాల్సిన విషయం అని అన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతుల కోసం రైతు బంధు,రైతు బీమా వంటి బృహత్తరమైన కార్యక్రమాలను చేపట్టిన ఘనుడు సీఎం కేసీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేమిరెడ్డి సైదిరెడ్డి, రైతు గ్రామ కన్వీనర్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నంద్రు కుమారి, నియోజకవర్గం యువజన నాయకులు కూన నరేందర్ రెడ్డి, ఏఈఓ మౌనిక, ఆయా గ్రామాల రైతులు,ప్రజలు పాల్గొన్నారు

## పిల్లలకు డ్రాయింగ్ పోటీలు




మధిర జనవరి 6 ప్రజా పాలన ప్రతినిధినెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో (nyks) CATCH THA RAIN డ్రాయింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో మిలీనియం టాలెంట్ స్కూల్ స్టూడెంట్స్ పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సునీల్ సార్ మాట్లాడుతూ. ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారము. నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాదం కలిగిస్తుంది అని పల్లె కైనా నగరాల కైనా నీటి వనరులు ఎంతో అవసరమని అభివృద్ధి విస్తరణ కూడా నీరుప్రాధాన్యం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి అవసరాలను పెరుగుతూ ప్రపంచవ్యాప్తంగా జనాభా అనూహ్యంగా అధికమవుతుందని 97 శాతం నీటి వనరులు సముద్రం లోనే ఉంది అంటే మనకు పనికొచ్చే మీరు కేవలం 3 శాతమే ఉంది కాబట్టి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ సుమంత్ దాసరి సాయి కుమార్ %ఎ%.సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## దెందుకూరు లో రైతు బంధు సంబరాలు



మధిర జనవరి 6 ప్రజా పాలనప్రతి నిధి : రైతు బంధు సంబరాల్లో భాగంగా ఈ రోజు దెందుకూరు జిల్లా పరిషత్ పాఠశాల్లో 8,9,10,వ తరగతి విద్యార్థులు వ్యాసరచన పోటీలు జరిగినవి. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులుకు బహుమతులు ప్రదానం చేశారు అనంతరం రైతుబంధు సభ్యులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతున్న పక్షాన పార్టీ పోరాడే ప్రభుత్వాన్ని అన్ని వర్గాలకు ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు మరియు ఇతర అధ్యాపకులు.వ్యవసాయ అధికారి సౌజన్య ఎంపీటీసీ అల్లు రమాదేవి, రైతు బంధు సభ్యులు చుంచువిజయ్, అమిరినేని వేంకటేశ్వరరావు, అల్లు అంకబాబు,కొల్లూరి శ్రీను,బ్రమ్మం,ఇతరలు పాల్లన్నారు

## మీనవోలు గ్రామంలో అనూష ప్రధాన వేడుకకు హాజరైన డాక్టర్ కోటా రాంబాబు



ఎర్రుపాలెం డిసెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి:మండలం లోని మీనవోలు గ్రామంలో పిల్లి వెంకటేశ్వర్లు కుమార్తె అనూష ప్రధాన వేడుకకు హాజరై, నూతన వధువును ఆశీర్వదించిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు గారు. అనంతరం డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ పెళ్లి అనేది నూరేళ్ళ జీవితం అని, అవధులు లేని ప్రేమానురాగాలతో మీ వైవాహిక జీవితం ఆనందంగా, అనునిత్యం సుఖసంతోషాలతో సాగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లి పెద్దలు, గ్రామస్తులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విజయ్ - రష్మిక కలిసే

# న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకున్నారా..?



సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ - లక్కీ బ్యూటీ రష్మిక మందన్నా జోడీకి సినీ అభిమానుల్లో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'గీత గోవిందం' సినిమాలో ఆన్ స్క్రీన్ రొమాన్స్ తో అలరించిన ఈ జంట.. 'డియర్ కామ్రేడ్' మూవీలో మరోసారి అద్భుతమైన కెమిస్ట్రీని పండించారు. అలానే ఇద్దరూ కలిసి పలు కమర్షియల్ యాడ్స్ కూడా చేసారు.వెండితెర మీద ఫర్ఫెక్ట్ జోడీ అనిపించుకున్న విజయ్ - రష్మిక.. నిజ జీవితంలోనూ రిలేషన్ షిప్ లో ఉన్నారని అప్పట్లో పుకార్లు షికారు చేశాయి. ప్రస్తుతం వీరిద్దరూ బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇద్దరి సినిమాల షూటింగ్స్ ముంబై లోనే జరుగుతుండటంతో వీలైనప్పుడల్లా కలుసుకోవడంతో రూమర్స్ మళ్ళీ తెర మీదకు వచ్చాయి.కన్నడ హీరో రక్షిత్ శెట్టితో కొన్నాళ్ళు ప్రేమాయణం సాగించిన రష్మిక మందన్నా.. ఆ మధ్య ఎంగేజ్మెంట్ కూడా క్యాన్సిల్ చేసుకున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత విజయ్ - రష్మిక రిలేషన్ షిప్ లో ఉన్నారనే గుసగుసలు వినిపించాయి. అయితే ఇవేవీ పట్టించుకోని ఈ క్రేజీ జంట.. ఎవరి సినిమాలతో వాళ్లు బిజీగా గడుపుతున్నారు.2022 ప్రారంభంలో వీరి మధ్య ఏదో వ్యవహారం నడుస్తోందనే పుకార్లు మళ్లీ తెరపైకి వచ్చాయి. దీనికి కారణం విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న కలిసి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకోవడమే అని తెలుస్తోంది. కొత్త సంవత్సరం వేడుకల్లో ఇద్దరూ కలిసినట్లు ఎక్కడా వెల్లడించనప్పటికీ.. రష్మిక - విజయ్ సోదరుడు ఆనంద్ దేవరకొండ ఇన్స్టాగ్రామ్ లలో షేర్ చేసిన ఫోటోలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయని నెటిజన్స్ అంటున్నారు.విజయ్ - ఆనంద్ - రష్మిక ఫోటోల బ్యాగ్రౌండ్ గమనిస్తే వీరు ముగ్గురూ ఒకే చోట ఉన్నారనే విషయం అర్థం అవుతుంది. బాలీవుడ్ ప్రేమ జంటలు విహారయాత్రలకు విదేశాలకు వెళ్ళినప్పుడు కలిసి వెళ్లారనే విషయం తెలియకుండా జాగ్రత్తలు పడుతుంటారు. ఇటీవల వివాహబంధంతో ఒకటైన లవ్ బర్డ్స్ విక్కీ కౌశల్ - కత్రినా కైఫ్ ఇలానే అనేక సందర్భాల్లో దొరికిపోయారు.ఇప్పుడు విజయ్ దేవరకొండ - రష్మిక కూడా కెమెరా కళ్ళకు చిక్కకుండా అదే ట్రెండ్ ను అనుసరించినప్పటికీ.. వారు కలిసి న్యూ ఇయర్ ని సెలబ్రేట్ చేసుకున్నారని ఇంస్టాగ్రామ్ ఫోటోలు సూచించాయి. ఇదే పుకార్లకు ఊతం ఇచ్చింది. అయితే ఇద్దరు హీరోహీరోయిన్లు కలిసి హాలిడేకి వెళ్లినంత మాత్రాన వారి మధ్య ఏదో ఉందని అనుకోవడం పొరపాటని.. వాళ్ళు బెస్ట్ ఫ్రెండ్స్ ఎందుకు కాకూడదని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే విజయ్ - రష్మిక ఇద్దరూ ఇప్పుడు బాలీవుడ్ లో సాలిడ్ ఎంట్రీ ఇచ్చే ప్రయత్నాల్లో ఉన్నారు. %ఎణ% 'లైగర్' అనే పాన్ ఇండియా సినిమా చేస్తున్నాడు. ఇటీవలే విడుదలైన గ్లిమ్స్ నార్త్ లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఇక 'మిషన్ మజ్ను' సినిమాతో రష్మిక హిందీలోకి అడుగుపెడుతోంది. మరి త్వరలోనే వీరిద్దరూ కలిసి సినిమా చేసి మరోసారి ఆడియన్స్ ని అలరిస్తారేమో చూడాలి.

# రాజమౌళి ఈ సర్ప్రైజ్ దాచేశాడా?



ఆర్ ఆర్ ఆర్.. దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిన పేరిది. రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ చిత్రం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటించిన పాన్ ఇండియా మల్టీస్టారర్ ఇది. దాదాపు 400 కోట్ల భారీ బడ్జెట్ తో భారతీయ సినీ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని తీరితో రూపొందిన ఈ మూవీ బిజినెస్ పరంగానూ చరిత్రని తిరగరాసింది.ప్రీ రిలీజ్ బిజినెస్ పరంగా ఈ మూవీ సంచలనం సృష్టించింది. ఏకంగా 890 కోట్లు ప్రీ రిలీజ్ బిజినెస్ చేయడం విశేషం. ఈ స్థాయిలో ఓ తెలుగు సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ చేయడం టాలీవుడ్ సినీ హిస్టరీలోనే తొలిసారి కావడంతో ఈ సినిమా హాట్ టాపిక్ గా మారింది. భారీ అంచనాల మధ్య జనవరి 7న ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 14 భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేశారు. కానీ అనూహ్యంగా మారిన పరిస్థితులు ఒమిక్రాన్ కరోనా కేసులు ఉధృతంగా పెరుగుతుండటంతో పలు రాష్ట్రాల్లో నైట్ కర్ఫ్యూలు అమల్లోకి వచ్చేశాయి.దీంతో ఆర్ ఆర్ ఆర్ ని వాయిదా వేస్తున్నట్టుగా చిత్ర బృందం ప్రకటించేసింది. దీంతో షాక్ కు గురైన ప్రేక్షకులకు రాజమౌళి ఓ సర్ప్రైజ్ ని సిద్ధం చేశాడట. దాన్ని ఇప్పటి వరకు రివీల్ చేయకుండా సీక్రెట్ గా దాచేశాడని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ మూవీ కోసం ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేశారట. ఈ పాటని సైలెంట్ గా రామ్ చరణ్ ఎన్టీఆర్ లపై కొన్ని వారాల క్రితమే చిత్రీకరించారని తెలిసింది. ఈ ప్రత్యేక గీతం మగధీర ఎండ్ టైటిల్స్ లో టీమ్ మెంబర్స్ అందరితో కలిసి ఏర్పాటు చేసినట్టుగా ఆర్ ఆర్ ఆర్ సినిమా ముగింపులో వస్తుందనిఅయితే ఈ పాటలో కేవలం రామ్ చరణ్ ఎన్టీఆర్ మాత్రమే వుంటారని చెబుతున్నారు.ఈ పాటని చివరి వరకు సర్ ప్రైజింగ్ గా దాచేసి థియేటర్ లో మాత్రమే ఆడియన్స్ కి చూపించి వారిని సర్ ప్రైజ్ చేయాలని దర్శకుడు రాజమౌళి ప్లాన్ చేసినట్టుగా తెలుస్తోంది. ఈ ప్రత్యేక గీతంలో రామ్ చరణ్ ఎన్టీఆర్ తమ డ్యాన్సింగ్ స్టెప్పులతో అదరగొట్టేశారని ఇన్ సైడ్ టాక్. ఈ మూవీ రిలీజ్ జనవరి 7న అయితే ప్రత్యేకంగా షూట్ చేసిన పాటని విడుదల చేయాలని ప్లాన్ చేశారట. కానీ తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ పాట ని సీక్రెట్ గా అలాగే దాచేయాలని రాజమౌళి భావిస్తున్నారని చెబుతున్నారు. ఇదిలా వుంటే మూడేళ్లుగా ఈ సినిమా కోసం శ్రమించి తీరా విడుదల వాయిదా పడేసరికి హీరోలు రామ్ చరణ్ ఎన్టీఆర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారట. ఆర్ ఆర్ ఆర్ రిలీజ్ వాయిదా పడటంతో వేస్టయిన సమయాన్ని కవర్ చేసుకునే పనిలో ఇప్పుడు ఇద్దరు హీరోలు బిజీగా మారుతున్నట్టుగా తెలుస్తోంది. రామ్ చరణ్.. శంకర్ సినిమా పనుల్లో నిమగ్నం కాగా.. ఎన్టీఆర్.. కొరటాల సినిమా కోసం రెడీ అయిపోతున్నారు.

# ఇండియన్ టీమ్ మాజీ కెప్టెన్ బయోపిక్ లో అనుష్క!



బాలీవుడ్ బయోపిక్ ల సక్సెస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందులోనూ క్రీడా నేపథ్యం తో ముడిపడిన ప్రముఖుల బయోపిక్ లకు సక్సెస్ రేటు గురించి చెప్పాల్సిన పనిలేదు. తాజాగా మరో బయోపిక్ కి రంగం సిద్ధమైంది. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ 'జులన్ నిషిత్ గోస్వామి'పై సినిమా తెరకెక్కనుంది. ఇందులో అనుష్క శర్మ నిషిత్ గోస్వామి పాత్రలో నటిస్తుంది. చక్ ద ఎక్స్ ప్రెస్ టైటిల్ తో అనుష్క ప్రొడక్షన్ హౌజ్ క్లీన్ స్లేట్ ఫిల్మ్స్ నిర్మిస్తుంది. ఈ సినిమాకు 'పరి' డైరెక్టర్ ప్రోసిత్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇక అనుష్క శర్మ మూడేళ్ల గ్యాప్ తర్వాత ఈ సినిమాతో మళ్లీ కంబ్యాక్ అవుతోంది. పెళ్లైన తర్వాత అనుష్క ధాంపత్య జీవితానికి ఎక్కువ సమయం కేటాయించింది. ఈ క్రమంలో ఓ బిడ్డకు జన్మనిచ్చింది. అలా అనుష్క మూడేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తాజాగా మళ్లీ బయోపిక్ తో మేకప్ వేసుకుంటోంది. సినిమాకి సంబంధించిన ఓ వీడియోను అనుష్క ట్విట్టర్లో పోస్ట్ చేసింది. ఈ చిత్రానికి అభిషేక్ బెనర్జీ కథ..స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రాన్ని నేరుగా నెట్ఫ్లిక్స్లో రిలీజ్ చేయనున్నారు.జులన్ గోస్వామి బయోపిక్ ని ఎంతో ఆసక్తికరంగా మలుస్తున్నారు. జులన్ గోస్వామి స్వస్థలం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో లోని నాడియా జిల్లాలో చక్ దాహ. అక్కడ నుంచి లార్డ్స్ వరకూ ఆమె ప్రయాణం ఎలా సాగిందన్నది ఎంతో ఆసక్తికరంగా మలుస్తున్నారు. మహిళల ప్రపంచకప్ ఫైనల్ లో ఇంగ్లాండ్ పై టీమ్ ఇండియా ఓటమిని హైలైట్ చేస్తున్నారు. క్రీడల్లో పురుషులే కాదు..మహిళలు రాణించగలరని చాటి చెప్పిన మహిళగా జులన్ కి మంచి పేరుంది. ఎంతోమంది మహిళా క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు . ఆమె కెరీర్ లో ఎన్నో అవార్డులు..రివార్డులు అందుకున్నారు. వాటిని సాధించడం కోసం ఆమె ఎంతగా శ్రమించారు? అన్నది సినిమాలో ప్రధానంగా హైలైట్ చేస్తున్నట్లు సమాచారం.

# 'శేఖర్'కి అనూప్ సాంగ్ హైలైట్ కానుందా?!





అనూప్ రూబెన్స్ ఇండస్ట్రీకి వచ్చి చాలాకాలమే అయింది. యంగ్ స్టార్ హీరోల సినిమాలతో బిజీగానే ఉంటూ వస్తున్నాడు. సీనియర్ స్టార్ హీరోలలో నాగార్జున ఆయనకు ఎక్కువగా ప్రోత్సహిస్తుంటారు. ఈ సారి ఆయన మరో సీనియర్ స్టార్ హీరో అయిన రాజశేఖర్ తో సినిమా చేస్తున్నాడు. 'శేఖర్' సినిమా కి ఆయనే సంగీత దర్శకుడు. తాజా గా ఈ సినిమా నుంచి ఒక లిరికల్ సాంగ్ ను వదిలారు. 'బొట్టు బెట్టి .. కాటుకెట్టి వచ్చిందమ్మా సిన్నది' అంటూ ఈ పాట జానపద బాణీలో నడుస్తోంది. విజయ్ ప్రకాశ్ - రేవంత్ తో కలిసి ఈ పాటను అనూప్ ఆలపించాడు.ఇంతవరకూ అనూప్ రూబెన్స్ చేసిన ట్యూన్ కి ఇది భిన్నంగా .. కొత్తగా అనిపిస్తోంది .. వినిపిస్తోంది. అనూప్ ఎక్కువగా యూత్ మనసులకు పట్టేసే రొమాంటిక్ ఫీల్ ఉన్న పాటలను చేశాడు. పాట ఏదైనా .. సందర్భాన్ని .. నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బాణీలు కట్టడంలో ఆయన సిద్ధహస్తుడు. లవర్స్ హృదయం బాగా తెలిసిన సంగీత దర్శకుడిగా ఆయన గురించి చెప్పుకుంటారు. '30 రోజులలో ప్రేమించడం ఎలా?' అనే సినిమాలోని 'నీలి నీలి ఆకాశం' పాటను అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈ పాట కోసం సినిమాకి వచ్చిన వారు ఎక్కువ అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.అంతలా ఆ పాట యూత్ ను ఒక ఊపు ఊపేసింది. ఇప్పుడు 'శేఖర్' సినిమా కోసం అనూప్ చేసిన 'లవ్ గంటే మోగిందంట' పాట కూడా ఒక రేంజ్ లో దూసుకు పోతోంది. ఈ ఏడాది హిట్ సాంగ్స్ లో ఫస్టు జాయిన్ అయ్యే పాట ఇదేనని అభిప్రాయాలు సోషల్ మీడియా ద్వారా వ్యక్తమవుతున్నాయి. నిజంగా ఈ పాట ఆ రేంజ్ లో దున్నేస్తుందా లేదా అనేది రెండు మూడు రోజుల్లో తేలిపోనుంది. కెరియర్ పరంగా చూసుకుంటే రాజశేఖర్ కి హీరోగా ఇది 91వ సినిమా. ఈ సినిమాకి జీవిత దర్శకత్వం చేస్తున్నారు. అనూప్ రూబెన్స్ విషయానికి వస్తే చూడటానికి ఆయన చాలా సింపుల్ గా కనిపిస్తుంటాడు. తన సినిమాకి సంబంధించిన ఈవెంట్స్ లో తప్ప మరెక్కడా ఆయన కనిపించడు. ఆ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో లైవ్ లో సాంగ్స్ ప్లే చేయవలసి ఉంటేనే ఆయన వస్తాడు. ఇక తాను చేసిన పాటలు ఎంతటి హిట్ అయినా వాటి గురించి పరువ ఇంటర్వ్యూల్లో చెప్పే ప్రయత్నం చేయడు. నాలుగు గోడల మధ్య తన పనిని తపస్సు లా చేయడానికే ఆయన ఇష్టపడ తాడు. తప్ప మీడియా నుంచి ఎక్కువ ఫోకస్ ను కోరుకోడు. తాను కాకుండా తన పాటతో మాట్లాడించడమే ఆయనకి ఇష్టమేమో!

# మొదటి సినిమాతోనే బాలీవుడ్ లో భారీ మార్క్ అందుకున్న ఐకాన్ స్టార్.!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కెరీర్ లో పాన్ ఇండియన్ ఎంట్రీ తాను అనుకున్న దానికంటే ఎక్కువ స్థాయిలోనే వచ్చింది అని చెప్పాలి. తన మరో హ్యాట్రిక్ దర్శకుడు సుకుమార్ తో చేసిన లేటెస్ట్ భారీ చిత్రం "పుష్ప" తో తన నుంచి ఒక కొత్త అల్లు అర్జున్ ని ప్రెజెంట్ చెయ్యడమే కాకుండా తనకి హిందీ ప్రేక్షకుల్లో ఎంత మేర ఆదరణ ఉంది అనే ప్రశ్నకి కూడా తనని తానే టెస్ట్ పెట్టుకొని 200 శాతం సక్సెస్ అయ్యాడని చెప్పాలి.ప్రస్తుతం నెలకొన్న కరోనా పరిస్థితులు బాలీవుడ్ మార్కెట్ లో కేవలం 50 శాతం అక్యుపెన్సీ తోనే డీసెంట్ టార్గెట్ పెట్టుకొని బరిలోకి దిగిన ఐకాన్ స్టార్ తనకున్న ఆదరణ ఒక్క యూట్యూబ్ వరకే కాదు హిందీ ప్రేక్షకుల థియేటర్స్ వరకు వచ్చి ఈలలు వేసే వరకు ఉందని ప్రూవ్ చేసాడు. దానికి నిదర్శనమే తన పుష్ప సినిమా బాలీవుడ్ మార్కెట్ లో లేటెస్ట్ గా 70 కోట్ల వసూళ్ల మార్క్ ని అందుకోవడం.ఇది కూడా అనేక ఇబ్బందులు నడుమ రిలీజ్ అయ్యిన బన్నీ మొదటి సినిమాగా అందుకోవడం చిన్న విషయం కాదు. ఆల్రెడీ ఈ లెక్క ఇంకా పెరుగుతుంది అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి మాత్రం ఐకాన్ స్టార్ రియల్ పాన్ ఇండియా స్టార్ అనిపించుకున్నాడు.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989